చదవండి.. చదివించండి..
నేటి శుభోదయ
ప్రతిక్షణం.. ప్రజల కోసం...
నిజమైన వార్తలు... నమ్మకమైన పత్రిక
నిరపేక్ష వార్తలు | నిజాయితీ జర్నలిజం | ప్రజల గొంతుక
వార్తలు, ప్రకటనల కోసం సంప్రదించండి
మా వెబ్‌సైట్ www.netishubhodaya.com | వాట్సాప్ 96965 71571
మీ నమ్మకం.. మా బాధ్యత.. శుభోదయంతో ప్రతి ఉదయం ప్రగతివైపు!

RNI TELTEL/2024/89620
తెలంగాణ
నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

GK MEDIA Voice of People
CHANNEL NO. 433
SSLC CABLE NETWORK
SSLC కేబుల్ నెట్‌వర్క్‌లో వస్తుంది

ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 155 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | శనివారం - 25 - జులై - 2026 | వెల రూ. 5 /-



## పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం
### 10 ఏళ్ల జైలు, 10 కోట్ల జరిమానా?

- పేపర్ లీకేజీ చట్టాన్ని కఠినతరం చేయనున్న కేంద్రం
- దోషులకు 10 ఏళ్ల జైలు, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా సవరణలు
- నీట్-యూజీ వంటి పరీక్షల లీకేజీల నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు

2

# డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యం
## - కఠిన చట్టం తీసుకురావాలని సీఎం రేవంత్ ఆదేశం

- క్యాంపస్‌లలో 'డ్రగ్స్' బాధ్యత యాజమాన్యాలదే
- మాదకద్రవ్యాల నిరోధానికి కఠిన చట్టం
- సిఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- క్యాంపస్‌లలో టోల్‌ఫ్రీ నంబర్లు, క్యూఆర్ కోడ్‌ల ఏర్పాటు
- త్రీ-స్టేజ్ యాక్షన్: గుర్తించడం, మాన్పించడం, శిక్షించడం



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** రాష్ట్రంలోని విద్యా సంస్థల క్యాంపస్‌లలో మాదక ద్రవ్యాలకు సంబంధించి జరిగే ఏ ఘటననైనా ఆయా సంస్థల యాజమాన్యాలను కూడా బాధ్యులను చేయాలని, క్యాంపస్ బయట జరిగే కార్యకలాపాలను గుర్తించి సమాచారం అందించే వ్యవస్థతో పాటు విద్యార్థుల ప్రవర్తనను పర్యవేక్షించేందుకు ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సూచించారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో పోలీసు ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధానికి నిబంధనలను మరింత కఠినతరం చేస్తూ అవసరమైతే ప్రత్యేకంగా చట్టాన్ని రూపొందించే అంశంపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. సమాచార సేకరణ కోసం క్యాంపస్‌లలో టోల్‌ఫ్రీ నంబర్లు, క్యూఆర్ కోడ్‌లు అందుబాటులోకి తేవాలని, డ్రగ్స్ కార్యకలాపాలను గుర్తించడం, వినియోగాన్ని మాన్పించడం, శిక్షించడం అనే మూడు దశల్లో చర్యలు ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. బాధితులను డీ-అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు, పదే పదే పట్టుబడితే కఠినంగా శిక్షించేలా చూడాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు పి. సుదర్శన్ రెడ్డి, కె. రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, ఈగల్ విభాగం డైరెక్టర్ సందీప్ శాండిల్య తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నీట్ నిరసనల మాటున
# భారీ కుట్ర

- నీట్ పేపర్ లీక్ నిరసనలను వాడుకోవాలని చూస్తున్న విద్రోహ శక్తులు
- ఆర్మీ, పోలీసుల పేరుతో ఫేక్ వీడియోలను సర్క్యులేట్ చేస్తున్న వైనం
- ప్రభుత్వ సంస్థలపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యం
- భారత సైన్యాన్ని లక్ష్యంగా చేసుకుని దుష్ప్రచారం జరుగుతోందని హెచ్చరిక
- హింసను ప్రేరేపించేందుకు డీప్‌ఫేక్, ఏఐ వీడియోల వినియోగంపై నిఘా వర్గాల అలర్ట్



2

## పుట్టిన రోజు సందర్భంగా, కేసీఆర్ సాక్షిగా.. పారబట్టి మొక్కనాటిన కేటీఆర్..

- పుట్టినరోజున తండ్రి కేసీఆర్ ఆశీస్సులు అందుకున్న కేటీఆర్
- గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా కుటుంబంతో కలిసి మొక్కలు నాటిన వైనం
- భార్య శైలిమ, పిల్లలతో కలిసి వేడుకలో పాల్గొన్న కేటీఆర్
- సోషల్ మీడియాలో వైరల్ అయిన పుట్టినరోజు వీడియోలు

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన పుట్టినరోజును శుక్రవారం కుటుంబ సభ్యుల సమక్షంలో నిరాడంబరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన తనయుడికి ఆశీస్సులు అందించి, నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని దీవించారు. తన పుట్టినరోజును పురస్కరించుకుని కేటీఆర్ స్వయంగా పార పట్టి, తండ్రి సమక్షంలో మొక్క నాటి మట్టి పోయడం విశేషం. మాజీ ఎంపీ



సంతోష్ కుమార్ పిలుపు మేరకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా కేటీఆర్...

2

## మోదీ సెల్ఫీ వీడియో ఎఫెక్ట్..
### - రాత్రికి రాత్రే 10 లక్షల ఫాలోవర్లు..!



- పేపర్ లీక్‌లపై ప్రధాని మోదీ కీలక వీడియో సందేశం
- ఒక్కసారిగా 10 లక్షల మంది పెరిగిన ఇన్‌స్టా ఫాలోవర్లు
- మొత్తం ఫాలోవర్ల సంఖ్య 101 మిలియన్లకు చేరిక
- దోషులకు కఠిన శిక్షలు తప్పవని విద్యార్థులకు హామీ
- ప్రపంచంలోనే అత్యధిక ఫాలోవర్లు ఉన్న నేతగా మోదీ

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** ప్రశ్నపత్రాల లీకేజీ అంశంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఓ వీడియో సంచలనం సృష్టిస్తోంది. ఈ విషయంపై ఆయన ఇచ్చిన భరోసాకు ప్రజల నుంచి విస్తృత ఆమోదం లభించిందనడానికి నిదర్శనంగా.. రాత్రికి రాత్రే ఆయన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో దాదాపు 10 లక్షల మంది కొత్త ఫాలోవర్లు చేరారు. దీంతో ఆయన మొత్తం ఫాలోవర్ల సంఖ్య 101 మిలియన్ల (10.1 కోట్లు) మైలురాయిని దాటింది. గురువారం రాత్రి ప్రధాని పోస్ట్ చేసిన ఈ సెల్ఫీ వీడియోలో, పేపర్ లీక్‌ల సమస్యపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న తీవ్రమైన ఆవేదనను తాను అర్థం ....

2

## విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వాలే కూలిపోతాయి : కేటీఆర్



- నీట్ వ్యవహారంపై బీఆర్ఎస్ భారీ ధర్నా
- జన్మదిన వేడుకలు రద్దు చేసుకొని పాల్గొన్న కేటీఆర్
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్
- విద్యార్థులపై పోలీసు చర్యల ఖండించిన నేత

2

## ఢిల్లీలో జరిగిన నీట్ ఆందోళనల్లో కేసీఆర్ ఎందుకు లేరు? - మహేశ్ కుమార్ గౌడ్

- బీజేపీతో బీఆర్ఎస్ పార్టీకి లోపాయకారీ ఒప్పందం ఉందన్న మహేశ్ గౌడ్
- వారి ఎంపీ స్థానాలను బీజేపీకి దానం చేశారని ఆరోపణ
- రాజకీయ ప్రయోజనాల కోసం నిరుద్యోగులను వాడుకున్నారని విమర్శ

2



## ఎన్‌టీఏలో ప్రక్షాళన..
### - 47 మంది అధికారులపై వేటు




- విశ్వసనీయతను పునరుద్ధరించే చర్యల్లో భాగంగా 47 మంది అధికారుల తొలగింపు
- పరీక్షల నిర్వహణకు సంబంధించిన అవుట్‌సోర్సింగ్ విధానంలోనూ సంస్కరణలు
- నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు భారీ మార్పులకు సన్నాహాలు

2

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కేంద్రం నో..? స్పష్టం చేసిన ప్రభుత్వ వర్గాలు..!

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సుముఖంగా లేని కేంద్రం
- నీట్ లీక్ వివాదంలో ప్రధాన్ రాజీనామాకు పట్టుబడుతున్న సీజేపీ
- నష్టపరిహారం, కేసుల ఉపసంహరణకు ప్రభుత్వం సూత్రప్రాయ అంగీకారం
- ప్రధాన్ రాజీనామాపై శనివారం మధ్యాహ్నం వరకు గడువు కోరిన కేంద్రం
- మంత్రి రాజీనామా చేస్తేనే ఆందోళన విరమిస్తామని విద్యార్థుల స్పష్టీకరణ



**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళనలు ఉధృతం చేసినప్పటికీ, ఆయన రాజీనామాకు కేంద్ర ప్రభుత్వం సుముఖంగా లేదని తెలుస్తోంది. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. "రాజీనామా చేయడం చాలా తేలికైన నిర్ణయం. కానీ ప్రజలు మాకు అధికారం ఇచ్చింది బాధ్యతలను నిర్వర్తించడానికే తప్ప, పారిపోవడానికి కాదు. మేము వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం" అని ఉన్నత స్థాయి ప్రభుత్వ వర్గాలు వెల్లడించినట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడ్డాయి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)లో నెలకొన్న వ్యవస్థాగత సమస్యలను పరిష్కరించడం, పేపర్ లీక్ ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవడంపైనే ప్రస్తుతం ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించిందని ....

2

## నీట్ నిరసనల మాటున
# భారీ కుట్ర

**మొదటిపేజీ తరువాయి..** నీట్–యూజీ పేపర్ లీక్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతున్న వేళ, నిఘా సంస్థలు సంచలన హెచ్చరికలు జారీ చేశాయి. ఈ ఆందోళనలను ఆసరాగా చేసుకుని దేశంలో అశాంతిని సృష్టించేందుకు, హింసను ప్రేరేపించేందుకు విద్రోహ శక్తులు భారీ స్థాయిలో దుష్ప్రచారానికి తెరలేపినట్లు స్పష్టం చేశాయి. సోషల్ మీడియా ద్వారా నకిలీ, తప్పుదోవ పట్టించే కంటెంట్‌ను వ్యాప్తి చేసి ప్రజలను రెచ్చగొట్టే ప్రమాదం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. యూనిఫాంలో ఉన్న సైనిక లేదా పోలీసు సిబ్బంది ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నట్లు చిత్రీకరించిన పలు నకిలీ వీడియోలు ఇప్పటికే ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ప్రస్తుతం నెలకొన్న అస్థిర పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకుని, అల్లర్లను సృష్టించేందుకు సంఘ విద్రోహ శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారి ఒకరు తెలిపారు. డీప్‌ఫేక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీలను ఉపయోగించి ఇలాంటి వీడియోలను సృష్టించి, వాటిని సైన్యం లేదా పోలీసుల సందేశాలుగా ప్రచారం చేయడమే వారి ఉద్దేశమని అధికారులు విశ్లేషిస్తున్నారు. గతేడాది పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో కూడా పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ మద్దతుతో ఇలాంటి ప్రచారమే జరిగిందని అధికారులు గుర్తు చేస్తున్నారు. ఆ ఆపరేషన్‌లో భారత సైన్యానికి భారీ నష్టం వాటిల్లిందని ఫేక్ వీడియోలతో ప్రచారం చేసి, సైనిక బలగాల స్థైర్యాన్ని దెబ్బతీయడానికి, ప్రజల్లో అనుమానాలు రేకెత్తించడానికి ప్రయత్నించారు. ప్రస్తుత నీట్ వివాదంలో కూడా విదేశీ శక్తుల హస్తం ఉండే అవకాశం లేకపోలేదని భద్రతా ఏజెన్సీలు అనుమానిస్తున్నాయి.

## పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం
### 10 ఏళ్ల జైలు, 10 కోట్ల జరిమానా?

**మొదటిపేజీ తరువాయి..** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న పరీక్ష పత్రాల లీకేజీల నివారణకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటోంది. పబ్లిక్ పరీక్షల (అక్రమ మార్గాల నివారణ) చట్టం–2024కు సవరణలు చేస్తూ, దోషులకు మరింత కఠిన శిక్షలు విధించే ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ శుక్రవారం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నూతన సవరణల ప్రకారం, ప్రశ్నాపత్రాల లీకేజీలకు పాల్పడే వారికి గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ.10 కోట్ల వరకు భారీ జరిమానా విధించే అవకాశం ఉంది. ప్రస్తుతం అమలులో ఉన్న చట్టం ప్రకారం వ్యక్తిగత అక్రమాలకు మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తున్నారు. వ్యవస్థీకృత నేరాలకు ఇప్పటికే కఠిన శిక్షలు ఉన్నప్పటికీ, తాజా సవరణలతో వాటిని మరింత పటిష్ఠం చేయనున్నారు. దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది విద్యార్థులు హాజరైన నీట్–యూజీ 2026 పరీక్ష పత్రం లీక్ కావడంతో, ఆ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించిన సంగతి విదితమే. ఈ పరిణామంతో పాటు పలు ఇతర పోటీ పరీక్షల్లోనూ అక్రమాలు చోటుచేసుకోవడంతో విద్యార్థి లోకం నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.

## విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వాలే కూలిపోతాయి : కేటీఆర్

**మొదటిపేజీ తరువాయి..** నీట్ ప్రశ్నపత్రాల లీక్ వ్యవహారం, ఢిల్లీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల చర్యలకు నిరసనగా బీఆర్ఎస్ శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో నిరసన చేపట్టింది. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వీ) పిలుపుతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు, యువకులు హాజరయ్యారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన జన్మదిన వేడుకలను రద్దు చేసుకుని నల్లచొక్కా ధరించి ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్న నీట్ పేపర్ లీక్‌కి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. విద్యార్థులు ప్రభుత్వాన్ని కూల్చాలనుకోవడం లేదని, తమకు జరిగిన అన్యాయంపై న్యాయం మాత్రమే కోరుతున్నారని అన్నారు. యువత శక్తిని ఎవరూ తక్కువ అంచనా వేయవద్దని కేటీఆర్ హెచ్చరించారు. ''ఇది భయపడే జనరేషన్ కాదు.. పాలకులను భయపెట్టే జనరేషన్'' అని వ్యాఖ్యానించారు. యువతతో ఘర్షణ పడిన నేపాల్, బంగ్లాదేశ్ ప్రభుత్వాలు కూలిపోయిన పరిస్థితిని కేంద్రం గుర్తుంచుకోవాలని సూచించారు. గతంలో ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన చరిత్ర తమదేనని, ఇప్పుడు కూడా విద్యార్థుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

## మోదీ సెల్ఫీ వీడియో ఎఫెక్ట్..
### – రాత్రికి రాత్రే 10 లక్షల ఫాలోవర్లు..!

**మొదటిపేజీ తరువాయి..** చేసుకోగలనని పేర్కొన్నారు. గత రెండున్నర నెలలుగా కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకుంటోందని, ఇప్పటికే బాధ్యులైన వారిని అరెస్ట్ చేసి జైలుకు పంపినట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మోదీ స్పష్టం చేశారు. ఇటీవల దాదాపు 22 లక్షల మంది విద్యార్థుల కోసం ఎలాంటి జాప్యం లేకుండా పరీక్షలు నిర్వహించామని, కేవలం ఐదు రోజుల క్రితం జులై 19న ఫలితాలు కూడా ప్రకటించామని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా విజయం సాధించిన విద్యార్థుల నుంచి ఆనందకరమైన వార్తలు వస్తున్నాయని అన్నారు. ఇంతటితోనే తమ ప్రభుత్వం సంతృప్తి పడదని, పరీక్షల అక్రమాలకు పాల్పడేవారికి కఠిన శిక్షలు విధించేలా ఫాస్ట్–ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయడానికి ఒక బలమైన ప్రతిపాదనను తాను వ్యక్తిగతంగా సిద్ధం చేశానని ఆయన వెల్లడించారు. ఈ పరిణామం ప్రపంచ వేదికపై ప్రధాని మోదీకి డిజిటల్ మాధ్యమాల్లో ఉన్న భారీ ఆదరణను మరోసారి రుజువు చేసింది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మంది ఫాలోవర్లు ఉన్న రాజకీయ నాయకుడిగా, ప్రపంచ నేతగా ఆయన కొనసాగుతున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వంటి ఇతర ప్రముఖ అంతర్జాతీయ నేతలతో పోలిస్తే మోదీ ఫాలోవర్ల సంఖ్య రెట్టింపు కంటే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఈ వీడియో ద్వారా అసమ్మతి తెలిపేవారితో చర్చకు సిద్ధమనే సంకేతం ఇస్తూనే, అవినీతిపై తన ప్రభుత్వ జీరో టాలరెన్స్ విధానాన్ని చాటుకున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు.

## పుట్టిన రోజు సందర్భంగా, కేసీఆర్ సాక్షిగా.. పారబట్టి మొక్కనాటిన కేటీఆర్..

**మొదటిపేజీ తరువాయి..** ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వ్యవసాయ క్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్‌తో పాటు కేసీఆర్, కేటీఆర్ భార్య శైలిమ, కుమారుడు హిమాన్షు, కుమార్తె రియాన్ని కూడా మొక్కలు నాటారు. ప్రకృతి వ్యవసాయంపై మక్కువ ఉన్న కేసీఆర్ ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనడం అందరినీ ఆకట్టుకుంది. రాజకీయాలకు అతీతంగా, పూర్తి కుటుంబ వాతావరణంలో జరిగిన ఈ వేడుకకు సంబంధించిన వీడియోలు, ఫోటోలను బీఆర్ఎస్ పార్టీ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో పంచుకుంది. ఈ పోస్టులు సామాజిక మాధ్యమాల్లో స్వల్ప వ్యవధిలోనే వైరల్ అయ్యాయి. అటు కుటుంబ బంధాలకు, ఇటు పర్యావరణ స్పృహకు ప్రతీకంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు సాగాయని పార్టీ శ్రేణులు, అభిమానులు



ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ఢిల్లీలో జరిగిన నీట్ ఆందోళనల్లో కేసీఆర్ ఎందుకు లేరు?
### - మహేశ్ కుమార్ గౌడ్

**మొదటిపేజీ తరువాయి..** ఢిల్లీలో జరిగిన విద్యార్థుల ఆందోళన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎందుకు పాల్గొనలేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీతో ఉన్న లోపాయకారీ ఒప్పందం కారణంగానే బీఆర్ఎస్ నేతలు ఢిల్లీకి వెళ్లి నిరసన తెలపలేకపోయారని ఆయన విమర్శించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు తెచ్చుకుని, వారి ఎంపీ స్థానాలను బీజేపీకి దానం చేశారని ఆరోపించారు. దేశంలో పలు ప్రాంతీయ పార్టీల వలే బీఆర్ఎస్ కూడా బీజేపీ గుప్పిట్లోనే ఉందనేది పచ్చి నిజమని, అందుకే గడిచిన పదేళ్లలో బీజేపీ ప్రతిపాదించిన బిల్లులన్నింటికీ బీఆర్ఎస్ మద్దతుగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లకపోయినా, నీట్ ఉద్యమానికి పూర్తిస్థాయిలో మద్దతుగా నిలిచారని అన్నారు. నెల రోజులుగా నీట్ సమస్యపై స్పందించని బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు ధర్నా చౌక్ వద్ద కూర్చుని నాటకాలు ఆడుతున్నారని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎన్ని వేషాలు వేసినా ప్రజలు ఇక నమ్మే పరిస్థితి లేదని, విశ్వవిద్యాలయాల ప్రాంగణాల్లోకి వెళ్లే ధైర్యం వారికి ఉందా అని నిలదీశారు. గత పాలనలో ఎంతోమంది విద్యార్థుల బలవన్మరణాలకు, నిరుద్యోగుల ఆత్మహత్యలకు బాధ్యులెవరని ప్రశ్నించారు. కేవలం తమ రాజకీయ ప్రయోజనాల కోసమే నిరుద్యోగులను వాడుకున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో సాగిన పోలీసు రాజ్యం, విచ్చలవిడిగా జరిగిన ఇసుక మాఫియా దోపిడీని తెలంగాణ ప్రజలు ఇంకా మరిచిపోలేదని ఆయన ధ్వజమెత్తారు. నీళ్ల ప్రాజెక్టుల గురించి హరీశ్ రావు మాట్లాడుతున్నారని, కానీ వారి పాలనలో నీళ్ల పేరుతో జరిగిన భారీ దోపిడీ, అక్రమాలను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని స్పష్టం చేశారు.

## ఎన్‌టీఏలో ప్రక్షాళన.. 47 మంది అధికారులపై వేటు

**మొదటిపేజీ తరువాయి..**
నీట్–యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీ వివాదంతో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ప్రక్షాళన దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. సంస్థ విశ్వసనీయతను పునరుద్ధరించే లక్ష్యంతో ఎన్‌టీఏలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే సుమారు 47 మంది అధికారులను విధుల నుంచి తొలగించింది. రాబోయే నెల రోజుల్లో ఈ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ పూర్తికానున్నట్లు తెలుస్తోంది. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో భవిష్యత్తులో ఎలాంటి లీకేజీలకు, అవకతవకలకు తావులేకుండా అత్యంత పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే తొలగించిన 47 మంది అధికారులతో పాటు, మరికొందరిపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. పరీక్షల నిర్వహణకు సంబంధించిన అవుట్‌సోర్సింగ్ విధానాన్ని కూడా పూర్తిగా మార్చాలని, అంతర్గత నియంత్రణ వ్యవస్థలను బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని భావిస్తోంది. ఈ ఏడాది జరిగిన నీట్–యూజీ పరీక్షల్లో పేపర్ లీక్ కావడం దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. విద్యార్థుల ఆందోళనలు, పార్లమెంటులో విపక్షాల నిరసనలతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో సుమారు 22 లక్షల మంది విద్యార్థులకు తిరిగి పరీక్ష నిర్వహించాల్సి వచ్చింది. పరీక్షల నిర్వహణ వ్యవస్థను సమీక్షించేందుకు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వం ప్రస్తుతం ఈ చర్యలు చేపడుతోంది. తాజా మార్పులు కేవలం స్వల్ప సర్దుబాట్లు కాదని, వ్యవస్థను సమూలంగా మార్చే 'ఫండమెంటల్ రీసెట్' అని అధికారులు స్పష్టం చేస్తున్నారు. నీట్, జేఈఈ మెయిన్, సీయూఈటీ వంటి 15 నుంచి 20 కీలక జాతీయ స్థాయి పరీక్షలను ఎన్టీఏ నిర్వహిస్తోంది. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించే ఈ ప్రవేశ పరీక్షల పవిత్రతను కాపాడటమే ఈ సంస్కరణల ప్రధాన ఉద్దేశం.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కేంద్రం నో..? స్పష్టం చేసిన ప్రభుత్వ వర్గాలు..!

**మొదటిపేజీ తరువాయి..**
ఆ వర్గాలు పేర్కొన్నాయి. శుక్రవారం జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న సీజేపీ విద్యార్థులతో కేంద్ర ప్రభుత్వం రెండో విడత చర్చలు జరిపింది. ప్రభుత్వ ప్రతినిధులుగా కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ ఈ చర్చల్లో పాల్గొన్నారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించడం, శాంతియుత నిరసనకారులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవడం వంటి అంశాలకు సూత్రప్రాయంగా అంగీకరించిన ప్రభుత్వం, మంత్రి రాజీనామా విషయంలో మాత్రం శనివారం మధ్యాహ్నం వరకు గడువు కోరినట్లు కాక్రోచ్ జనతా పార్టీ తెలిపింది. అయితే, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు ఆందోళనలు విరమించే ప్రసక్తే లేదని సీజేపీ నేతలు అశుతోష్ రాంకా, అభిజీత్ దీప్కే తేల్చి చెప్పారు. ఇదిలా ఉండగా, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి వినీత్ జోషిని బదిలీ చేసి, కీలక విభాగాల్లో కొత్త అధికారులను నియమించింది. మరోవైపు, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇతర విద్యా సంబంధిత అంశాలపై సోషల్ మీడియాలో చురుకుగా వ్యవహరిస్తూనే, పేపర్ లీక్‌లకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను షేర్ చేస్తున్నారు.

## నీట్ కుట్రల వెనుక విదేశీ శక్తులు : బండి సంజయ్

**నేటి శుభోదయ, హైదరాబాద్ :**
ఢిల్లీలో చోటుచేసుకున్న ఉద్రిక్తతలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన... విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని స్పష్టం చేశారు. నీట్ ఆందోళనల ముసుగులో దేశంలో అరాచకాలు సృష్టించేందుకు కొన్ని కుట్ర శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఎండగట్టారు. నీట్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల కలలు, తల్లిదండ్రుల ఆశలతో ముడిపడి ఉన్న అంశమని, ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్రంగా కలత చెందారని బండి సంజయ్ తెలిపారు. ఈ దారుణానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేశామని, ఇప్పటికే సీబీఐ విచారణ వేగవంతం చేసి 11 మంది ఫ్యాకల్టీ సహా మొత్తం 17 మందిని అరెస్ట్ చేసిందని చెప్పారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా దీనిపై క్షమాపణలు చెప్పారని గుర్తుచేశారు. విద్యార్థుల విద్యా సంవత్సరం ఏమాత్రం వృథా కాకూడదనే ఉద్దేశంతో కేవలం 40 రోజుల్లోనే మళ్లీ పరీక్షలు పూర్తి చేసి, ఫలితాలను కూడా వెల్లడించామని వివరించారు. ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో విద్యార్థుల ముసుగులో కమ్యూనిస్టు శక్తులు తీవ్ర అరాచకం సృష్టించాయని ఆయన ఆరోపించారు. ఏకంగా దేశ పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్రలు చేస్తూ, దేశ వ్యతిరేక నినాదాలతో విరుచుకుపడ్డారని మండిపడ్డారు. నిరసనల పేరుతో పోలీసులపై, మహిళా జర్నలిస్టులపై అత్యంత అసభ్యకరంగా ప్రవర్తిస్తూ దాడులు చేశారని విమర్శించారు. ఈ హింసలో 118 మంది పోలీసుల తలలు పగిలి తీవ్ర గాయాలైనా, అత్యంత సంయమనం పాటిస్తూ ఫైరింగ్ చేయలేదని, శాంతిభద్రతల రక్షణ కోసమే తప్పనిసరి పరిస్థితుల్లో లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. ఢిల్లీలో చెలరేగిన ఈ ఉద్రిక్తతల వెనుక విదేశీ కుట్ర కోణం ఉందని బండి సంజయ్ సంచలన ఆరోపణ చేశారు. పాకిస్థాన్ కేంద్రంగా సోషల్ మీడియాలో



నిమిషాల వ్యవధిలో విష ప్రచారం చేస్తూ, దేశంలో అశాంతిని రేపేందుకు కుట్రలు పన్నుతున్నారని వెల్లడించారు. దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, భారత్‌లో అసత్య ప్రచారాలు వ్యాప్తి చేస్తున్న పాకిస్థాన్‌కు చెందిన 480 సోషల్ మీడియా అకౌంట్లను తక్షణమే బ్లాక్ చేసిందని బండి సంజయ్ తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి వార్డు సభ్యుడు నరేష్ ఆర్థిక సహాయం అందజేత

**తలకొండపల్లి, జూలై 24, నేటి శుభోదయ :**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామ పరిధిలోని సంఘయపల్లి గ్రామంలో మానవత్వం పరిమళించింది. ఇటీవల అనారోగ్యంతో మరణించిన పంబ్బాల సాయమ్మ కుటుంబానికి స్థానిక 9వ వార్డు సభ్యుడు నరేష్ ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆ కుటుంబానికి 2,000 రూపాయల నగదును అందజేశారు.ఈ సందర్భంగా వార్డు సభ్యుడు నరేష్ మాట్లాడుతూ..9వ వార్డు పరిధిలో నిరుపేద కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే, వారి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తన వంతు సహాయంగ ఆర్థిక సాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. విపత్కర పరిస్థితుల్లో పేదలను ఆదుకోవడానికి




ఎల్లప్పుడూ ముందుంటానని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జంగయ్య,నరసింహ,చెన్నయ్య, కేశవులు, లక్ష్మి నారాయణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్ప కాలనీలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

**వికారాబాద్ , జూలై 24, నేటి శుభోదయ :**
వికారాబాద్: రామయ్యగూడలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి దోమల నియంత్రణతో పాటు ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా కాలనీలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను పరిశీలించి, దోమల లార్వా పెరిగే అవకాశమున్న వనరులను తొలగించారు. తొలగించలేని నీటి నిల్వల్లో టెమఫాస్ మందును స్ప్రే చేసి లార్వాను నిర్మూలించే చర్యలు చేపట్టారు.అనంతరం దోమ కాటు ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఫ్లెక్సీల ద్వారా వివరించి ప్రజలకు ఆరోగ్య విద్య అందించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో రామయ్యగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డి. సౌమ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ టి. మురళి, వికారాబాద్ సబ్ యూనిట్ అధికారి టి. గొంగడయ్య, సూపర్వైజర్ రూగిరాణి,



ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెట్లు మన ప్రాణవాయువు వాటిని కాపాడే బాధ్యత మన అందరిదీ

**షాద్నగర్, జూలై 24 , నేటి శుభోదయ :**
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం లోని మక్తగూడ గ్రామపంచాయతీలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని మక్తగూడ సర్పంచ్ శ్రీరాములు అన్నారు గ్రామంలో మొక్కలు నాటడం వలన గ్రామంలో పచ్చదనం ఏరుపడుతుందని గ్రామ సర్పంచ్ అన్నారు మొక్కలను కాపాడడం మనందరి బాధ్యతగా వహించాలని పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు అనే నినాదంతో చెట్ల ద్వారా మనకు స్వచ్ఛమైన గ్వాలి ఇస్తుంది అని వాటిని సురక్షించతంగా కాపాడడం ద్వారా నేటి మొక్క భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందిస్తుందని సర్పంచ్ శ్రీరాములు అన్నారు మక్తగూడ గ్రామంలో నిర్వహించిన పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఆరు మొక్కలు చొప్పున ఉచితముగా పంపిణీ చేశారు మొక్కలు నాటడం వలన స్వచ్ఛమైన గాలి పర్యావరణ పరిరక్షణకు ఆరోగ్యకరమైన జీవనం సాగుతుందని శ్రీరాములు పేర్కొన్నారు పంపిణీ చేసిన ప్రతి మొక్కను తప్పనిసరిగా నాటి వాటిని రక్షించాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు పచ్చదనం పెంపొందించడామూ లో ప్రజల భాగ్య



సామ్యమై విజయానికి కీలకమని ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు ఉప సర్పంచ్ ఎలుగని రాములు వార్డు సభ్యులు రాజు మహిళలు గ్రామస్తులు శ్రీను లింగం పాండు కే శ్రీను పి శ్రీశైలం కే నరేష్ ఎస్ డి నజీమ్ కే మల్లేష్ కుమార్ కె శేఖర్ ఎస్ డి ఖదీర్ చంద్రమ్మ కొమరమ్మ తదితరులు పాల్గొన్నారు యువకులు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమంలో నిరంతరం కృషి చేయాలని గ్రామస్తులకు ఆకాంక్షించారు

## కొత్తూరు లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**షాద్ నగర్, జూలై 24, నేటి శుభోదయ :**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని కొత్తూరు మండల కేంద్రంలో ఎమ్మెస్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి షాద్నగర్ శాసనసభ్యులు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యా కేక్ కట్ చేశారు అనంతరం వై.అంజయ్య యాదవ్ మాట్లాడుతూ కేటీఆర్ తెలంగాణ అభివృద్ధి యువత సంక్షేమం పారిశ్రామిక ప్రగతి కోసం చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు రాష్టానికి భారీగా పరిశ్రమలను తీసుకురావడంలో కేటీఆర్ చూపిన దూరదృష్టి అభినందనీయమన్నారు ఆధునిక సాంకేతికత పారిశ్రామిక రంగం పట్టణాభివృద్ధి తదితర రంగాల్లో తెలంగాణను ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని తెలిపారు కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం పోరాడాలని నాయకులు ఆకాంక్షించారు ప్రజల పక్షాన నిలబడి తెలంగాణ హక్కుల కోసం పోరాడుతున్న కేటీఆర్‌కు ప్రజలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు కేటీఆర్‌కు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు కలగాలని ప్రజా జీవితంలో మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి తెలంగాణ ప్రజలకు మరింత సేవ చేయాలని స్థానిక నాయకులు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో షాద్నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి,కడంపల్లి శ్రీనివాస్ గౌడ్,మొండే కృష్ణ యాదవ్,దేవేందర్ యాదవ్,రాజేందర్ గౌడ్,ఎస్పీ పల్లి ఉపసర్పంచ్ సున్నాల గణేష్,చిర్ర మధుసూదన్ రావు,కోస్గి శ్రీనివాస్,లక్ష్మణ్ నాయక్,కడల శ్రీశైలం, దేశాల భీమయ్య




దేశాల జైపాల్,బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జనం మెచ్చిన నేత కేటీఆర్




**ఖమ్మం, జూలై 24, నేటి శుభోదయ :**
తెలంగాణను ఐటీ, పారిశ్రామిక రంగాల్లో ప్రపంచపటంలో నిలిపి, నవతరం ఆలోచనలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన విజనరీ లీడర్, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు ఖమ్మం నగరంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మంలోని మమత హాస్పిటల్ ఆవరణలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు, అభిమానుల నడుమ సంబరాలు అంబరాన్నంటాయి. వేడుకలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో నిర్వహించిన రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, యవత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి తమ నాయకుడిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ తెలంగాణను అభివృద్ధి పథంలో పరుగులు తీర్పించిన యువ నాయకుడు కేటీఆర్ ఐటీ, పరిశ్రమల రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టి, లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నవతరం రాజకీయాలకు కేటీఆర్ ఒక దిక్సూచిలా నిలిచారని కొనియాడారు. పట్టుదల, భవిష్యత్ ప్రణాళిక, ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్న నాయకుడు కేటీఆర్ అన్నారు. ఆయన మరెన్నో ఏళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి రాష్ట్రాన్ని మరింత పురోగతి వైపు నడిపించాలి అని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు ఆర్ జె సి కృష్ణ, దేవభక్తుని కిషోర్ బాబు, గొల్లపూడి రాంప్రసాద్, కూరాకుల వలరాజు, నాగండ్ల కోటి, పగడాల నాగరాజు, బి రెడ్డి నాగచంద్రారెడ్డి, బిక్కసాని ప్రశాంత లక్ష్మి , షేక్ మక్బుల్, కర్నాటి కృష్ణ, షేక్ షకీనా, వాంకుడోత్ సురేష్, కందాల వీరేంద్ర, ఉస్మాన్, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, వెంకట్, తమ్మి రమేష్, పరిమళ ప్రవీణ్, షేక్ యూసుఫ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయం చేశారు.

## విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా నోట్‌బుక్స్ పంపిణీ

### : అర్థ సుధాకర్ రెడ్డి

**వికారాబాద్, జూలై 24, నేటి శుభోదయ**
వికారాబాద్: విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యే బలమైన పునాది అని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వికారాబాద్ మునిసిపల్ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి అన్నారు. వికారాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అనంతగిరిపల్లిలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ






కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదని, చదువే జీవితంలో నిజమైన ఆస్తి అని ఆయన పేర్కొన్నారు. విద్య ద్వారానే వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ ప్రగతి సాధ్యమవుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు తమ వంతు సహకారం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాకేష్, మాజీ కౌన్సిలర్ మురళి, టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ అనంతయ్య, పట్టణ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రెడ్యా నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు నాయక్, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, బాలరాజు, గంగారం శ్రీకాంత్, సోషల్ మీడియా ప్రతినిధులు నందు, సాయి, హరి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ వైఖరి మార్చుకోవాలి



**షాబాద్, జులై 24, నేటి శుభోదయ :**
కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న చర్యలు ప్రజాస్వామ్య విరుద్ధమని, వైఖరి మార్చుకోవాలని షాబాద్ మండల బిజెపి అధ్యక్షులు మద్దూరి మానయ్య పేర్కొన్నారు. దేశ రాజధాని లోని ప్రధానమంత్రి నివాసాన్ని కాంగ్రెస్ నాయకులు తో కలిసి రాహుల్ గాంధీ ముట్టడించ డాన్ని ఖండిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో షాద్నగర్ – కంది జాతీయ రహదారిపై రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం బిజెపి నాయకులతో కలిసి చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... 40 సంవత్సరాల ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఏనాడూ ప్రధానమంత్రి నివాసం ముందు ధర్నాకు దిగలేదని ఇటువంటి చర్యలతో ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని మార్చుకుని బాధ్యతాయుతమైన రాజకీయాలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కూతురు మహేందర్, లంబడి రాము, లంబడి కిరణ్ కుమార్, రాజీవ్ రెడ్డి, గూడెపు రమేష్, లింగాల మహేందర్, సందీప్ కుమార్ గౌడ్, రవీందర్ గౌడ్, దాదే మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువ నాయకుడు చంద్రకాంత్ జన్మదిన వేడుకలు



**షాద్నగర్ , జులై 24, నేటి శుభోదయ :**
యువ నాయకుడు చంద్రకాంత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై చంద్రకాంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మె సత్యనారాయణ మాట్లాడుతూ, యువత సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, సేవా దృక్పథంతో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. చంద్రకాంత్ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.జన్మదిన వేడుకల్లో పార్టీ నాయకులు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మండే కృష్ణయ్య కళ్లెం నరసింహారెడ్డి మధుసూదన్ రావు గూడూరు మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ గూడూరు మాజీ సర్పంచ్ సత్తయ్య గుండు సురేష్ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని చంద్రకాంత్‌కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి.

## నీట్ అవకతవకలు, విద్యార్థులపై లాఠీచార్జికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి




**మధిర, జులై 24, నేటి శుభోదయ :**
నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలు, విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతున్న తీరు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, మహాత్మా గాంధీ శాంతి సేన నాయకుడు మొగిలి శ్రీను. అన్నారు. ఏఐఎస్ఎఫ్, మహాత్మా గాంధీ శాంతి సేన ఆధ్వర్యంలో మధిర పట్నంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల బంధు నిర్వహించి అనంతరం విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, మహాత్మా గాంధీ శాంతి సేన నాయకుడు మొగిలి శ్రీను నీట్‌కు సంబంధించిన సమస్యలపై న్యాయం చేయాలని ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జి చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానించే చర్య అని వారు తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన కేంద్ర ప్రభుత్వం వారిపై బలప్రయోగం చేయడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు.నీట్ వ్యవహారంలో జరిగిన వైఫల్యాలకు పూర్తి బాధ్యత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వహించాలని, నైతిక బాధ్యత స్వీకరించి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేసి, ప్రశ్నించిన వారిపై లాఠీలు ఎత్తడం బీజేపీ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు.నీట్ వ్యవహారం, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి నష్టపరిహారం చెల్లించాలని, వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల మరణాలకు కారణమైన పరిస్థితులపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో నిష్పాక్షిక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల ఆవేదనను గుర్తించి, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని, లేకపోతే దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పాషా రాజేష్ మండల నాయకులు మడుపల్లి గోపి అజయ్ . మహాత్మా గాంధీ శాంతి సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అనేది పౌరుల అత్యంత శక్తివంతమైనది

**షాద్నగర్ , జూలై 24, నేటి శుభోదయ :**
సర్ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న ఓటు ప్రక్షాళన కార్యక్రమంలో షాద్ నగర్ అసెంబ్లీ వ్యాప్తంగా ఒక్క ఓటు కూడా వృధా కాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" అన్నారు. పట్టణంలోని ఆయన స్వగృహంలో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్ర నేత రాహుల్ గాంధీ, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సర్ ప్రక్రియను నియోజకవర్గ వ్యాప్తంగా విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆయా మండల పార్టీల నాయకులు ఈ విషయంలో ఎక్కడా పెడచెవిన పెట్టకుండా పార్టీ అప్పగించిన పనిని గ్రామ గ్రామాన మెజార్టీ వంతున పూర్తి చేస్తున్నారని, బిఎల్ఏలు కూడా చురుకుగా వ్యవహరిస్తున్నారని ఆయన వెల్లడించారు. నియోజక వర్గంలో ఉన్న 150 గ్రామపంచాయతీలు 268 పోలింగ్ బూత్ లలో విజయవంతంగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రతి మండలంలో ప్రతి 10 బూతులకు ఒక సూపర్వైజర్ ను ఏర్పాటు చేయడంతో పాటు మండలాల వారీగా ఇన్చార్జిలను కూడా నియమించడం జరిగిందన్నారు. నియోజక వర్గంలో ఇప్పటికీ 1, 99,311 ఓట్ల మ్యాపింగ్ జరిగిందన్నారు. 13923 ఓట్లకు సంబంధించి గ్రామీణ ప్రాంతాలకు తమ ఓట్లు షిఫ్ట్ చేసుకోవడం, రెండు చోట్ల ఓట్లు కలిగి ఉండడం, ఓటర్ల వివరాలు తెలియకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఇప్పటికి 80 శాతం ప్రక్రియ పూర్తయ్యాయని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సూచించిన ప్రకారం ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ మీద ఉందన్నారు. రెండు ఓట్లు ఉన్నవారు ఒకే చోట తమ ఓటును నిర్ణయించుకోవాలని, రెండు చోట్ల ఉంటే చట్టపరమైన చర్యలు తప్పవని ఒక సంవత్సరం జైలు ఊచలు కూడా లెక్క పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. నిజమైన ప్రజాస్వామ్యానికి సర్ ప్రక్రియ ఉపయోగపడుతుందని అన్నారు. కానీ కొన్నిచోట్ల కేంద్ర ప్రభుత్వ కుట్రతో మైనారిటీల ఓట్లు, ఎస్సీ ఎస్టీల ఓట్లు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ గల్లంతయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో అలాంటి పరిస్థితి లేకుండా కాంగ్రెస్ పార్టీ అప్రమత్తంగా ఉందని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలు, మండలాల వారీగా ఇలా.. షాద్ నగర్ మున్సిపాలిటీని తీసుకుంటే ఇక్కడ 48 బూతులకు సంబంధించి 53,586 ఓట్లు ఉన్నట్లు ఉన్నట్టు కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ తెలిపారు. ఇందులో 31,8 84 ఓట్లు డిజిలటైజేషన్ జరిగినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే శంకర్ సూచనతో ప్రతిరోజు వార్డుల వారీగా అందరినీ అప్రమత్తం చేస్తూ పనులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఫరూక్ నగర్ మండలం మండల పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్



వివరిస్తూ ఇక్కడ 61 బూతులకు గాను 50వేల 407 ఓట్లు ఉండగా 92 శాతం ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. 46,747 ఓట్లు పూర్తికాగా 3,147 ఓట్లు పెండింగ్లో ఉన్నాయని వివరించారు. 15 గ్రామాలలో 100% పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లేడు చౌదరిగూడా మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ వివరిస్తూ.. 32 బూత్ లకు గాను 2,564 ఓట్లు ఉండగా ఇందులో 97.15% ఓటర్ మ్యాపింగ్ పూర్తయ్యాయని అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. కేవలం మూడు శాతం మాత్రమే మిగిలి ఉన్నాయని స్పష్టం చేశారు. కేశంపేట మండల వివరాలను పార్టీ అధ్యక్షుడు అనుమగల రమేష్ వివరిస్తూ 43 బూతులు ఉండగా ఇక్కడ 95.5% ప్రక్రియ పూర్తయినట్లు పార్టీ మండల అధ్యక్షుడు తెలిపారు. ఇక్కడ 31, 376 ఓట్లు పూర్తికాగా 800 ఓట్లు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. కొత్తూరు మున్సిపాలిటీలో ప్రక్రియ పూర్తయినట్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ తెలిపారు. ఇక మండల పరిధిలో 95% ప్రక్రియ పూర్తయిందని మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు. 29 బూత్ లకు గాను 24,426 మంది ఓటర్లు ఉండగా, ఇందులో 19,313 మందికి సంబంధించి ఓట్ల ప్రక్రియ పూర్తయింది అన్నారు. నందిగామ మండలంలో 28 బూత్ లకు గాను 89% ప్రక్రియ పూర్తయినట్లు మండల అధ్యక్షుడు కుమారస్వామి వెల్లడించారు. చేగూరు గ్రామంలో మొత్తం ఆరు బూతులలో మూడు బూతులు 100% ప్రక్రియ పూర్తయిందని, మొదట్లో కూడా ప్రాంతంలో 83% పూర్తి చేసినట్లు తెలిపారు. కొందుర్గు మండలంలో 23,432 ఓట్లకు గాను 21, 222 ఓట్ల ప్రక్రియ పూర్తయినట్లు మండల పార్టీ అధ్యక్షుడు కె.పురుషోత్తం రెడ్డి తెలిపారు.1760 ఓట్లు మాత్రమే ఇక్కడ పెండింగ్ లో ఉన్నాయన్నారు. 98. 15% ఓట్ల ప్రక్రియ ఇక్కడ పూర్తయిందని స్పష్టం చేశారు. పత్రికా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పి రఘునాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, నర్సప్పగూడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

### : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం, జూలై 24, నేటి శుభోదయ :**
ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని, ఈ పరిస్థితుల్లో రైతాంగం సాంప్రదాయ సాగు మొండిపట్టు వీడి, మారుతున్న ప్రకృతి సవాళ్లకు అనుగుణంగా అప్రమత్తం కావాలని, అధిక నీటి వినియోగం ఉండే పంటల జోలికి వెళ్లకుండా, తక్కువ నీటి అవసరాలతో చేతికొచ్చే ప్రత్యామ్నాయ మెట్ట పంటల వైపే దృష్టి సారించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని, ఈ పరిస్థితుల్లో రైతాంగం సాంప్రదాయ సాగు మొండిపట్టు వీడి, మారుతున్న ప్రకృతి సవాళ్లకు అనుగుణంగా అప్రమత్తం కావాలని, అధిక నీటి వినియోగం ఉండే పంటల జోలికి వెళ్లకుండా, తక్కువ నీటి అవసరాలతో చేతికొచ్చే ప్రత్యామ్నాయ మెట్ట పంటల వైపే దృష్టి సారించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడి అన్నారు.శనివారం పాలేరు నియోజకవర్గ పరిధిలోనీ కూసుమంచి మండలంలో మంత్రి,జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. మండల పర్యటనలో భాగంగా మంత్రి, పలు చోట్ల శంకుస్థాపనలు చేశారు. మల్లాయిగూడెంలో రూ. 2.52 కోట్లతో పెరికసింగారం ఎన్ఎస్పీ కెనాల్ నుంచి భగవాన్ తండా మీదుగా మల్లాయిగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, రూ. 20 లక్షలతో నిర్మించే గ్రామ పంచాయతీ కార్యాలయ భవనానికి భూమిపూజ చేశారు. అనంతరం కోక్యా తండాలో రూ. 1.69 కోట్లతో లింగారం తండా నుంచి లోక్యా తండా ఎన్ఎస్పీ కాలువ వరకు నిర్మించే బీటీ రోడ్డు పనులకు, అగ్రహారంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ భవనానికి శంకుస్థాపనలు చేశారు. అనంతరం కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా సంక్షేమ చెక్కుల పంపిణీ జరిగింది. మండల వ్యాప్తంగా 66 మందికి కల్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా వివిధ అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న 111 మంది బాధితులకు రూ. 35.16 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, ప్రజా





ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతి అని, ఇప్పటికే 'రైతు భరోసా' అందించి అన్నదాతలకు అండగా నిలిచామని స్పష్టం చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తూ సాగు విధానాల్లో మార్పులు చేసుకోవడం అత్యంత ఆవశ్యకమని అన్నారు.ప్రజా ప్రభుత్వం పేదవారికి అండగా పనిచేస్తున్నదని మంత్రి తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డుల జారీ చేశామన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చామని, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ళు త్వరలో ఇస్తామని, మూడో, నాలుగో విడతల ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని, అర్హులైన ప్రతిఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళు వస్తాయని మంత్రి అన్నారు. రైతు భరోసా ఎకరాకు 6 వేలు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు కావాల్సిన అన్ని మౌళిక వసతుల కల్పన చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, హౌజింగ్ పిడి శ్రీనివాస్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, ఎంపిడివో సిలార్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ లో హోరెత్తిన బోనాల జాతర సంబురం







**ఖమ్మం, జులై 24, నేటి శుభోదయ :** గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లాకు విచ్చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. వైరా నియోజకవర్గం కొణిజెర్ల మండలం అంజనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేయనున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లు సభా ప్రాంగణం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలు, ఇతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం పరిశీలించి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ, సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ కార్యక్రమంలో ప్రోటోకాల్‌కు అనుగుణంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, ప్రతి గ్యాలరీకి స్పష్టమైన గుర్తింపు బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలని, వీఐపీ పాస్‌లను అవసరానికి మించి జారీ చేయరాదని స్పష్టం చేశారు. సభా వేదికను సుమారు 100 మంది బరువును తట్టుకునే విధంగా నిర్మించాలని, అయితే ప్రోటోకాల్ ప్రకారం డయాస్‌పై సీట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మినిట్ టు మినిట్ కార్యక్రమ షెడ్యూల్ ను ముందుగానే సిద్ధం చేసి, ప్రతి శాఖ అదే ప్రకారం బాధ్యతలు నిర్వహించేలా చూడాలని సూచించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీసు శాఖ అత్యంత పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, హెలిప్యాడ్, సభా ప్రాంగణం, రాకపోకల మార్గాలు, పార్కింగ్ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేపట్టాలని ఆదేశించారు. మీడియా, అధికారులు, వీఐపీలు, వీవీఐపీలకు వేర్వేరు ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేయాలని, సభా ప్రాంగణంలో అవసరమైన బారికేడింగ్‌ను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రభుత్వ వాహనాలు, వీఐపీ వాహనాలు, ఇతర వాహనాలకు వేర్వేరుగా పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గోద్రెజ్ సంస్థ తరపున కార్యక్రమంలో ప్రసంగించే ప్రతినిధి వివరాలను ముందుగానే ఖరారు చేసి సంబంధిత అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆడియో, వీడియో ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వీడియోతో పాటు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వీడియోలను కార్యక్రమంలో ప్రదర్శించే అంశాన్ని రెవెన్యూ డివిజనల్ అధికారి తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రారంభోత్సవ సభకు హాజరయ్యేవారందరికీ స్పష్టంగా కనిపించేలా అవసరమైన ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సభా ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణను జిల్లా పంచాయతీ అధికారి నిరంతరం పర్యవేక్షించాలని, ముఖ్యమంత్రి, మంత్రులకు అందించే ఆహార నాణ్యతను ఆహార తనిఖీ అధికారి స్వయంగా తనిఖీ చేసి ధృవీకరించాలని ఆదేశించారు. కార్యక్రమానికి అవసరమైన సురక్షిత త్రాగునీటినీ ఆర్‌డబ్ల్యూఎస్ కార్యనిర్వాహక ఇంజనీర్ సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రోటోకాల్‌కు అనుగుణంగా వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, అత్యవసర వైద్య బృందాలు, అంబులెన్స్‌లు, అవసరమైన వైద్య పరికరాలు సిద్ధంగా ఉండేలా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమం అంతటా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా తగినంత ఇంధనంతో స్టాండ్‌బై జనరేటర్లను కూడా సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.గోద్రెజ్ అగ్రోవెట్ సంస్థ ప్రతినిధులతో అన్ని శాఖల అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ తమకు అప్పగించిన బాధ్యతలను వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, పోలీసు అధికారులు, ఆర్ అండ్ బి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ అధికారి, డీపీఓ రాంబాబు, ఉద్యానవన శాఖ అధికారి అనిత, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, వివిధ శాఖల జిల్లా

## తెలంగాణ ప్రజాగళంగా కేటీఆర్ నాయకత్వం

### : మాజీ మంత్రి పువ్వాడ

**హైదరాబాద్, ఖమ్మం, జులై 24, నేటి శుభోదయ :** తెలంగాణ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూ, ప్రజా సమస్యలను బలంగా లేవనెత్తి ప్రజాగళంగా నిలుస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అద్భుతమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారని మాజీ మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ కొనియాడారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ఆయనకు పువ్వాడ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, యువతకు అవకాశాలు, పారిశ్రామిక ప్రగతి, ఐటీ రంగ విస్తరణ, పట్టణాభివృద్ధి వంటి అంశాల్లో కేటీఆర్ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రస్తుతం ప్రతిపక్షంలోనూ ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ సబ్బండ వర్గాల సమస్యలను శాసనసభలోనూ, ప్రజాక్షేత్రంలోనూ గట్టిగా వినిపిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న నాయకుడు కేటీఆర్ అని పువ్వాడ పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయంలో ఖమ్మం జిల్లాతో పాటు నగరం సమగ్రాభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధుల మంజూరులో కేటీఆర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జిల్లా అభివృద్ధి కోసం ప్రతి ప్రతిపాదనకు సానుకూలంగా స్పందిస్తూ ఖమ్మాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు కేటీఆర్ అందించిన సహకారం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. ప్రజాసేవలో మరింత శక్తి, ఉత్సాహంతో కేటీఆర్ ముందుకు సాగాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆకాంక్షించారు.



## పీజులు బకాయి బీజేపీ లాడాయి పోస్టర్ విడుదల

**షాద్నగర్ , జులై 24, నేటి శుభోదయ :** తెలంగాణలో ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిల విడుదలలో కాంగ్రెస్ ప్రభుత్వం అవళంబిస్తున్న నిర్లక్ష్యానికి నిరసనంగా విద్యార్థుల న్యాయమైన హక్కులకు సాధించేందుకు బిజెపి ఆధ్వర్యంలో చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త ఫీజుల బకాయి బిజెపి లడాయి ఉద్యమానికి నాంది పలుకుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు పోస్టర్ని విడుదల చేశారు షాద్‌నగర్ పట్టణంలోని ఏపీ కాంప్లెక్స్‌లో భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం ప్రారంభమైంది. బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పతంగి రాజగోపాల్ గౌడ్ అధ్యక్షతన నిర్వహిస్తున్న ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కార్యవర్గ సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా బీజేపీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సమావేశానికి హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, శ్రీశైలం, కొప్పు బాషా, కేస్ రత్నం, శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి,



మహేందర్‌తో పాటు స్థానిక బీజేపీ నాయకులు శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్య తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ బలోపేతం, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, జిల్లాలో పార్టీ కార్యకలాపాలపై నాయకులు చర్చించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఫీజుల బకాయి బిజెపి లాడాయి పోస్టర్ విడుదల చేశారు..

## కేశంపేటలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కేశంపేట, జులై 24, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర తొలి ఐటీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని కేశంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా బీఆర్ఎస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు అంజయ్య యాదవ్ గారి తనయుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్ సమక్షంలో కొత్తపేట మాజీ సర్పంచ్ కామ్లెకార్ నవీన్ కుమార్ కేక్ కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేటీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. తెలంగాణ అభివృద్ధిలో, ముఖ్యంగా ఐటీ రంగాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని నాయకులు పేర్కొన్నారు.ఈ వేడుకలో జమాల్ ఖాన్, కొత్తపేట ఉపసర్పంచ్ కర్నాటి దర్శన్, మాజీ ఉపసర్పంచ్ పసుల నరేష్, వార్డు సభ్యులు అల్లే ప్రవళిక సంతోష్, చుక్క శ్రీను, నందిగామ శిరీష రాజు తదితరులు పాల్గొన్నారు. కేటీఆర్ దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## షాబాద్ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్‌హెచ్‌వోగా డి.కె. లక్ష్మి రెడ్డి బాధ్యతల స్వీకారం



**షాబాద్, జూలై 24, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా షాబాద్ పోలీస్ స్టేషన్‌కు నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో)గా డి.కె. లక్ష్మి రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ స్టేషన్‌లో జరిగిన బాధ్యతల స్వీకార కార్యక్రమంలో అధికారులు, పోలీసు సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డి.కె. లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నేరాల నియంత్రణతో పాటు ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని పేర్కొన్నారు.షాబాద్ మండల ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాలని, ప్రతి ఫిర్యాదును చట్టపరంగా, నిష్పక్షపాతంగా విచారించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు, పోలీసుల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.అలాగే యువత చట్టాలను గౌరవిస్తూ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని, ప్రజల సహకారంతోనే నేరరహిత, ప్రశాంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని డి.కె. లక్ష్మి రెడ్డి అన్నారు.

## కేశంపేటలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు




**కేశంపేట, జులై 24, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యుఐ పిలుపు మేరకు జూలై 24న నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ కేశంపేట మండలంలో విజయవంతంగా జరిగింది. నీట్ పరీక్షకు సంబంధించిన విద్యార్థుల సమస్యలు, నిరసన తెలిపిన విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను ఖండిస్తూ, విద్యా వ్యవస్థను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఈ బంద్ చేపట్టారు. బంద్‌కు విద్యార్థులు, యువత, ప్రజలు విశేషంగా మద్దతు తెలపడంతో మండలంలోని పలు విద్యాసంస్థలు ప్రభావితమయ్యాయి.ఈ సందర్భంగా ఎన్ ఎస్ యుఐ నాయకులు మాట్లాడుతూ,,, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. నీట్ వ్యవహారంలో పూర్తి పారదర్శకత పాటించాలని, విద్యార్థులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఎన్ ఎస్ యుఐ ఎల్లప్పుడూ ముందుంటుందని, విద్యార్థుల సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు తమ ఉద్యమం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.బంద్ సందర్భంగా శాంతియుతంగా నిరసనలు చేపట్టి, విద్యా వ్యవస్థను కాపాడాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యుఐ నాయకులు సచిన్, రఘు, రాజేష్, శ్రీకాంత్, వంశీ, శివ, చరణ్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డి విజయం నేటి యువతకు స్ఫూర్తిదాయకం' : తుంబూరు దయాకర్ రెడ్డి



**ఖమ్మం, జులై 24, నేటి శుభోదయ :** రాకెట్ శాస్త్రవేత్త మోర్తాల నరేందర్ రెడ్డి సాధించిన విజయం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కొనియాడారు. 'స్కైరూట్ ఏరోస్పేస్' ప్రయోగించిన 'విక్రమ్–1' రాకెట్ విజయంలో కీలక పాత్ర పోషించిన ఖమ్మం జిల్లా వాసి నరేందర్ రెడ్డిని శుక్రవారం మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో దయాకర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాన్య కుటుంబం నుంచి వచ్చి అంతరిక్ష పరిశోధనా రంగంలో జిల్లా ఖ్యాతిని పెంచడం అభినందనీయమన్నారు. నరేందర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## విశ్వనరుడు జాషువా



**ఖమ్మం, జులై 24, నేటి శుభోదయ :** పద్యానికి కన్నీటి తడినద్ది కులమతాల సమాజ అసమానతలను అక్షరంతో ప్రశ్నించిన విశ్వనరుడు, నవయుగ చక్రవర్తి గుర్రం జాషువా55వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారంనాడు ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు జాషువాకు,ఘన నివాళులు అర్పించారు. ఆయన రచనల ధృక్పథ విలక్షణతను రచనల సారాంశాన్ని, స్మరించుకున్నారు. కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డా.పి.రవికుమార్,డా.జె.అనురాధ,కోటమ్మ, కిరణ్ కుమార్, కార్తీక్, ఎం.వి.రమణ డా.లక్ష్మణరావు, వేణు మాధవ్,వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ఖాళీల భర్తీకి 27న స్పాట్ కౌన్సెలింగ్



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 24, నేటి శుభోదయ :** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మిగిలిన ఖాళీల భర్తీకి ఈ నెల 27న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లోని గిరిజన సంక్షేమ గురుకుల బాలురు, బాలికల పాఠశాలల్లో ఉన్న ఖాళీల భర్తీ కోసం భద్రాచలంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ఉదయం 9.30 గంటలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఎంట్రన్స్ హాల్ టికెట్, స్టడీ, కుల, ఆదాయ ధృవపత్రాలు, ఆధార్ కార్డు, నాలుగు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఇతర సంస్థల్లో ఎంపికైనట్లయితే సంబంధిత పత్రాలు, ఒక సెట్ జిరాక్స్ ప్రతులతో హాజరు కావాలని సూచించారు.అభ్యర్థులకు తమ సొంత అసెంబ్లీ నియోజకవర్గం లోని పాఠశాలలకు మాత్రమే ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. 06 నుంచి 09వ తరగతి వరకు ఉన్న బ్యాక్‌లాగ్ ఖాళీలను ఎస్టీలతో మాత్రమే భర్తీ చేస్తారని, 05వ తరగతి ఖాళీలను నిష్పత్తి ప్రకారం ఎస్టీ, ఓసీ, బీసీ, ఎస్సీ అభ్యర్థులతో భర్తీ చేసి, ఇతర వర్గాల అభ్యర్థులు అందుబాటులో లేకపోతే మిగిలిన సీట్లను ఎస్టీలతోనే భర్తీ చేస్తామని పేర్కొన్నారు.అనాథ, సెమీ అనాథలు, అంగవైకల్యం కలిగిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యం ఉంటుందని, సంబంధిత ధృవపత్రాలతో హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 8500136628, 7893456472 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## ఎల్‌నినో ప్రభావం, నీటి కొరత పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులు అధిక లాభాలు పొందాలి





**ఖమ్మం, జులై 24 , నేటి శుభోదయ :** ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ సంవత్సరం సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులు అధిక నీటి అవసరమయ్యే పంటల సాగుకు బదులుగా నీటి పొదుపు సాంకేతికతలను అనుసరిస్తూ ప్రత్యామ్నాయ ఉద్యాన పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా ఇన్‌చార్జి ఉద్యాన అధికారి వి. అనిత శ్రీ సూచించారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్న ఆమె, ఒక ఎకరం వరి సాగుకు వినియోగించే నీటితో సుమారు ఐదు ఎకరాల వరకు ఉద్యాన పంటలు లేదా కూరగాయల సాగు చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచుతూ రైతులు తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం అందించే ఉద్యాన పంటలను సాగు చేయడం ద్వారా వాతావరణ మార్పుల ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని వివరించారు.ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా బీరకాయ, సొరకాయ, దొండకాయ, కాకరకాయ, బెండకాయ, వంకాయ, టమాటా, చిక్కుడు వంటి కూరగాయల సాగును ప్రోత్సహించాలని ఆమె సూచించారు. ఈ పంటలు తక్కువ కాలంలో దిగుబడులు ఇవ్వడంతో పాటు రైతులకు నిరంతర ఆదాయాన్ని సమకూర్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం రాబోయే రెండు నెలల్లో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదయ్యే అవకాశాలు లేనందున రైతులు అధిక పెట్టుబడి అవసరమయ్యే మిరప మరియు వరి సాగు విషయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆమె కోరారు. ముఖ్యంగా మిరప సాగుకు భారీ పెట్టుబడులు అవసరమవుతాయని, నీటి కొరత ఏర్పడినట్లయితే పంట తీవ్రంగా దెబ్బతిని రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. అందువల్ల ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు అధిక రిస్క్ ఉన్న పంటలకు బదులుగా ఉద్యాన పంటలు, కూరగాయలు, పండ్ల తోటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వడం శ్రేయస్కరమని సూచించారు.నీటి పొదుపు చర్యల్లో భాగంగా మల్చింగ్ షీట్ వినియోగం ఎంతో ప్రయోజనకరమని ఆమె తెలిపారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్, కూరగాయలు మరియు ఇతర ఉద్యాన పంటలలో మల్చింగ్ షీట్ ఉపయోగించడం ద్వారా నేలలో తేమ ఎక్కువ కాలం నిల్వ ఉండటంతో పాటు కలుపు మొక్కల నివారణ, నీటి వినియోగం తగ్గింపు, పంటల పెరుగుదల మెరుగుపడుతుందని వివరించారు. ఈ పథకం కింద ఉద్యాన శాఖ ద్వారా ఎకరానికి రూ.8,000/– సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా, తీగజాతి కూరగాయల సాగు కోసం శాశ్వత కూరగాయ పందిళ్ల (పండల్) నిర్మాణానికి ఉద్యాన శాఖ ద్వారా రూ.1,00,000/– వరకు సబ్సిడీ అందుబాటులో ఉందని తెలిపారు. బీరకాయ, సొరకాయ, దొండకాయ, కాకరకాయ వంటి తీగజాతి కూరగాయలను శాశ్వత పందిళ్లపై సాగు చేయడం ద్వారా తక్కువ నిర్వహణ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి రైతులు స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు.కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు జామ, ఉసిరి, సీతాఫలం, మామిడి వంటి తక్కువ నీటి అవసరమయ్యే పండ్ల తోటలను అభివృద్ధి చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ పంటలు వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యాన్ని కలిగి ఉండటంతో పాటు రైతులకు దీర్ఘకాలిక ఆదాయ వనరుగా నిలుస్తాయని పేర్కొన్నారు.మట్టిలో సేంద్రియ కార్బన్ శాతాన్ని పెంచేందుకు రైతులు జనుము వంటి పచ్చిరొట్ట ఎరువు పంటలను సాగు చేయాలని సూచించారు. ఇటువంటి పంటలను నేలలో కలపడం ద్వారా నేల సారవంతత పెరగడంతో పాటు నీటిని నిల్వ ఉంచే సామర్థ్యం మెరుగుపడి, భవిష్యత్తులో పంటల ఉత్పాదకత పెరుగుతుందని వివరించారు.నీటి వినియోగ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో డ్రిప్ ఇరిగేషన్ (బిందు సేద్యం) సౌకర్యాన్ని సబ్సిడీపై అందిస్తున్నట్లు తెలిపారు. డ్రిప్ ద్వారా మొక్కలకు అవసరమైన నీరు నేరుగా వేర్ల వద్దకు చేరడంతో పాటు ఫర్టిగేషన్ విధానంలో ఎరువులను కూడా సమర్థవంతంగా అందించవచ్చని, దీని వల్ల నీరు, ఎరువుల వినియోగం తగ్గి పంటల దిగుబడి మరియు నాణ్యత పెరుగుతాయని తెలిపారు. అర్హులైన రైతులు సమీప ఉద్యాన శాఖ కార్యాలయాలను సంప్రదించి ఈ పథకాల ప్రయోజనాలను పొందాలని కోరారు.ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే నీటి కొరత పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులు, నీటి పొదుపు సాంకేతికతలు మరియు ప్రభుత్వ సబ్సిడీ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని ప్రత్యామ్నాయ ఉద్యాన పంటల సాగు ద్వారా అధిక ఆదాయాన్ని సాధించాలని జిల్లా ఇన్‌చార్జి ఉద్యాన అధికారి వి. అనిత శ్రీ పిలుపునిచ్చారు.

## జర్నలిస్టుల సమస్యలపై27న "ఛలో పార్లమెంట్"




**ఖమ్మం, జులై 24, నేటి శుభోదయ :** కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యల పై ఈ నెల 27వ తేదీన "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా నాయకులు వెల్లడించారు. శుక్రవారం ఖమ్మం లోగల ప్రెస్ క్లబ్ లోవాల్ పోస్టర్ ఆవిష్కరణ ఫెడరేషన్ అధ్యక్షులు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్ లు ఛలో పార్లమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరుతూ,ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్ధరణ, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం చేయడం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాకు చట్టబద్ధత వంటి డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై 27న ఢిల్లీలోని పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ, దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన రైల్వే రాయితీని కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్ధరించకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన నేపథ్యంలో వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో "నేషనల్ మీడియా కమీషన్" ఏర్పాటు చేయాలని వారు కోరారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాలలో అనేకమంది రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులకు ఎటువంటి ఆదాయ వనరులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయయని, కొన్ని రాష్ట్రాలలో రిటైర్డ్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేకపోవడం వల్ల మిగతా రాష్ట్రాలలో ఈ స్కీం అమలుకావడంలేదని, అందుకే దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా "జాతీయ పెన్షన్ పథకం" అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనేక రాష్ట్రాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అక్రమ కేసులు వంటి వాటిని అరికట్టేందుకు పార్లమెంట్ లో "జర్నలిస్టుల రక్షణ చట్టం" తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్ధత కల్పించాలని అన్నారు. అదేవిధంగా పాత్రికేయ సంఘాలకు, జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపును నిరాకరిస్తూ, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే "ఛలో పార్లమెంట్" కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారని, అదేవిధంగా ఢిల్లీ, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. ధర్నా అనంతరం పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ హెచ్–2843 జిల్లా కోశాధికారి వేములకొండ రమేష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్లా రాకేష్ రెడ్డి, సామ్రాట్ గుప్తా, కిరణ్, టీబీజేఎ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్ష అమరబోయిన ఉపేందర్, లీగల్ అడ్వైజర్ పసుపులేటి శ్రీనివాస్, నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, కార్యదర్శి కప్పల మధు గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్, గుజ్జు గోపాలకృష్ణ, యాంకర్ కీర్తి, దుబ్బాక శ్రీను, ఎలిసెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీపై బోనకల్‌లో బీఆర్ఎస్ నిరసన



**బోనకల్, జూలై 24, నేటి శుభోదయ :** నీట్ (NEET) పరీక్ష పేపర్ లీకేజీ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బోనకల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి బానోతు కొండ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యా వ్యవస్థలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. కోట్లాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో పరీక్షలకు సిద్ధమవుతుంటే పేపర్ లీకేజీల వల్ల వారి కష్టం వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే వారిని ఎంతటి వారైనా చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించాలని, జాతీయ స్థాయి పరీక్షల్లో పారదర్శకత, విశ్వసనీయతను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసి యువతలో నమ్మకాన్ని పెంపొందించాలని కోరారు.విద్యార్థుల శ్రమకు తగిన గౌరవం లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, విద్యా వ్యవస్థను రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బోనకల్ మండల నాయకులు నాయకులు పారా ప్రసాద్. బంధం నాగేశ్వరరావు. ఇటుకల శ్రీను. గద్దల కనకయ్య. చిట్టిమోదు శ్రీనివాసరావు . చెల్లి ప్రసాద్. షేక్ నజీర్. ఆలమూరు ఉద్దండు. కాటేపల్లి శేఖర్. ముక్కపాటి అప్పారావు. తేలూరి రమేష్. కొనకంచి నాగరాజు. కంచర్ల బాబు. రాజారావు. శేషు. బాజీ. టైగర్. భూక్య శ్రీను . గంగుల పుల్లయ్య. కార్యకర్తలు మరియు అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని విద్యార్థులకు సంఘీభావం ప్రకటించారు.

## కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు






**రాజేంద్రనగర్, జులై 24, నేటి శుభోదయ :**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు బండ్లగూడ జాగీర్ మెయిన్ రోడ్ పరమేష్ కేఫ్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు.రాజేంద్రనగర్ సర్కిల్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ఆలోచనలో ఆధునికత,ఆచరణలో చిత్తశుద్ధి,ప్రజాసేవలో అంకిత భావం,అభివృద్ధిపై దూరదృష్టి కలిగిన నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో,ముఖ్యంగా ఐటీ,పరిశ్రమలు,పెట్టుబడులు,స్టార్టప్‌లు,యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని అన్నారు.హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి ఐటీ,టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దడంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్ మాట్లాడుతూ..ప్రజలే ప్రాణంగా, ప్రజాసేవే ధ్యేయంగా పనిచేస్తున్న కేటీఆర్ తెలంగాణ యువతకు స్ఫూర్తి అని అన్నారు.తెలంగాణ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని,ప్రజల పట్ల అంకితభావం,అభివృద్ధిపై దూరదృష్టి కలిగిన నాయకుడిగా కేటీఆర్ ప్రత్యేక గుర్తింపు పొందారని నాగరాజ్ అన్నారు.హైదరాబాదు నగర అభివృద్ధి మౌలిక వసతుల విస్తరణ రహదారుల అభివృద్ధి వ్యూహాత్మక అభివృద్ధి కార్యక్రమాలు నగర రవాణా మెరుగుదల సదుపాయాల వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో కేటీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధి చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని రావులకోల్ల నాగరాజ్ అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ జనరల్ సెక్రటరీ రాముడు యాదవ్ మాట్లాడుతూ..తెలంగాణ యువతకు కేటీఆర్ ఆదర్శప్రాయుడని,రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని అన్నారు.హైదరాబాదును ప్రపంచ స్థాయి ఐటి టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దడంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని రాముడు యాదవ్ అన్నారు.ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రజలే బలం సేవే ధ్యేయం అనే స్ఫూర్తితో ముందుకు సాగుతున్న ఆయన నాయకత్వం మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షిస్తూ కేటీఆర్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకటేష్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మీబాయి,పాండు,కోశాధికారి శాంతి కుమార్,బిసి సెల్ అధ్యక్షుడు పెంటయ్య యాదవ్,మహిళా అధ్యక్షురాలు శాంతి నాయక్,మైనారిటీ నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్,బండ్లగూడ టౌన్ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్,యువజన విభాగం అధ్యక్షుడు ఉదయ్ గౌడ్,ఖలీస్ ఖాన్ దరా అధ్యక్షులు శ్యాముల్,నవీన్,చంద్రశేఖర్,మహేందర్,సందీప్,మహేష్,ప్రసాద్,ఫక్రుద్దీన్,మహిళా ఉపాధ్యక్షురాలు మల్లీశ్వరి,పీరంచెరువు అధ్యక్షులు ఇంతియాజ్,రాజేష్,నాగరాజు,రాజ్ కుమార్,శ్రీకాంత్ రెడ్డి,పప్పీ,సుధాకర్,ఎం చందర్రావు,జి చంద్రశేఖర్,పి అస్మిన్ కుమార్,సంతోష్ గౌడ్,యాదగిరి,ఏ వెంకటేష్, సయ్యద్ ప్రోచ్,రాజ్కుమార్,మాలిక్,శ్రీకాంత్,సుబ్బారావు,దామోదర్,పరశురాం,యాదగిరి,పెంటయ్య,టిల్లు,మాధవి,లక్ష్మి ,ఎం లక్ష్మి ,రాధిక,జ్యోతి,చంద్రశేఖర్,గణేష్,నవీన్,దినేష్,శ్రీధర్, మహేష్,నాగేంద్రబాబు,ఓం ఆదిత్య,చందు,సాయి,నటరాజ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువజన నాయకులు,మహిళా నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ ను సత్వరం పూర్తి చేయాలి



**ఖమ్మం, జులై 24, నేటి శుభోదయ :**
సీతారామ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు కేటాయించి సత్వరం పూర్తి చేయాలని సిపిఐ నాయకులు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో తనికెళ్ల నాగార్జునసాగర్ ఎడమ కుడి కాలవల గేట్లు వద్ద ప్రత్యామ్నాయ మార్గంలో వస్తున్న,గోదావరి జలాలను పరిశీలించారు. సీతారామ ప్రాజెక్ట్ కు అరకొరగా నిధులు మంజూరు చేసి పని పూర్తి కాకపోవటం వల్లయి పరిస్థితి ఏర్పడిందని హేమంత రావు తెలిపారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యవసాయ సాగుకు అవకాశాలున్న గోదావరి జలాలు అందించకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి సీతారామ ప్రాజెక్టు పనులు పూర్తి చేసి గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు సంపూర్ణంగా అందించాలని సంవత్సరాల తరబడి ప్రచారానికే పరిమితమై సీతారామ ప్రాజెక్ట్ ఖమ్మం జిల్లా వ్యవసాయానికి అందించటంలో నిర్లక్ష్యం చేయటం సరైంది కాదన్నారు. కరువు నేపథ్యంలో తాగు నీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం గోదావరి జలాలతో వైరా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నింపి వైరా ఆయకట్టు కింద సాగులో ఉన్న వ్యవసాయ పంట భూములకు సాగునీరు అందించి వైరా ప్రాంత రైతన్ననికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఉన్న మంత్రివర్యులు ప్రత్యేకమైన సాగునీటి వనరులను సద్వినియోగంలోకి తీసుకొచ్చేందుకు అన్ని అవకాశాలపై దృష్టి సారించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, సిపిఐ జిల్లా నాయకులు స్వర్ణ రమేష్, పివి రావు, రైతు సంఘం నాయకులు పెదమల్ల రత్తయ్య, యాస వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్లూచిప్ ద్వారా పెన్షనర్లకు ఉచిత సేవలు




**ఖమ్మం, జూలై 24, నేటి శుభోదయ :** సీనియర్ సిటిజనులకు, పెన్షనర్లకు ఉచిత సేవలు అందిస్తున్న బ్లూచిప్ సంస్థ తన సేవలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మరింతగా విస్తృత పరచాలనిరాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటీ)జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య కోరారు.ఖమ్మం బ్రాంచి పదమూడవ వార్షికోత్సవం సందర్భముగా ఏర్పాటు చేసిన కేక్ ను ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య కట్ చేసారు. బ్లూచిప్ సంస్థ పెన్షనర్లకు ఉచిత సేవలు అందించడం సంతోషంగా ఉందని, ఇప్పటికే వందలాది పెన్షనర్లకు ఎస్జిపిఏటి కార్యాలయం కృషిభవన్ లో బ్లూచిప్ సిబ్బంది సేవలు అందించారని ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు.ఖమ్మం మామిళ్ళగూడెంలో బ్రాంచి కార్యాలయం లో జరిగిన వార్షికోత్సవ వేడుకలో జోనల్ మేనేజర్ సతీష్, ఏరియా మేనేజర్ రఘుపతి, మేనేజర్ సౌందర్య తోపాటు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా సంయుక్త అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఊడగు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు బెల్లం రాధాకృష్ణ మూర్తి, కనపర్తినాగప్రసాద్, పివిఆర్కేప్రసాదరావు, సీనియర్ పెన్షనర్స్ పికోటేశ్వరరావు, జయకర్, కృష్ణ, కోట్యా, కార్యాలయ సిబ్బంది శ్రీనివాసరావు, అనిల్కుమార్, హుస్సేన్, శివాజీ, తారుణ్య, ఉమ, కవిత పాల్గొన్నారు.vvv

## పెద్దతుప్రా గ్రామ సదన్ వృద్ధాశ్రమంలో కేటీఆర్ జన్మ దిన వేడుకలు : మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్



**రాజేంద్ర నగర్, జులై 24, నేటి శుభోదయ :**
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటీ,మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 50వ పుట్టిన రోజు వేడుకలు పెద్దతుప్రా గ్రామంలోని సదన్ వృద్ధాశ్రమంలో శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ అధ్యర్యం ఘనంగా నిర్వహించడం జరిగింది.కేక్ కట్ చేసి అక్కడి వృద్ధులకు బ్రేడ్,పండ్లు పంపకాలు చేసారు.కెటీఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మరియా సదన్ లో ప్రతేక ప్రార్ధనలు చేయించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావ్,ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, ఉపాధక్షులు రాజశేఖర్ గౌడ్,పెద్ద తుప్రా సర్పంచ్ సుమలత రాజు యాదవ్,జుకల్ సర్పంచ్ ప్రసాద్ గౌడ్,గ్రామా కమిటీ అధ్యక్షులు దిద్యాల శశికాంత్,ఉపాధ్యక్షుడు రాజు,పిఎసిఎస్ డైరెక్టర్ దిద్యాల గౌతమ్,కుమార్ యాదవ్ వార్డు సభ్యులు నల్లోల అశోక్,దిద్యాల నరేష్,దిద్యాల సునీత రాజు,గ్రామస్థులు దాసు,విజయ్,చింటూ,అరవింద్,శివ,ప్రకాష్,నగేష్, మహేష్,దాసు,సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సత్వర పునఃపరిశీలన కార్యక్రమంలో ఓటర్ల నమోదు ప్రక్రియను పరిశీలించిన గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్పల్లి, జూలై 24, నేటి శుభోదయ :** ప్రత్యేక సత్వర పునఃపరిశీలన (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా కూకట్పల్లి నియోజకవర్గంలోని 249వ కూకట్పల్లి డివిజన్ పరిధిలోని వెంకట్రావునగర్ చింతపట్ల పార్కులో నిర్వహించిన ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పరిశీలించారు.ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ), బూత్ స్థాయి ప్రతినిధులతో (బీఎల్ఏలు) సమావేశమై ఓటర్ల నమోదు, వివరాల సవరణ, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి అర్హుడూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కూకట్పల్లి డివిజన్ అధ్యక్షుడు కావేటి నాగార్జున, మాజీ డివిజన్ అధ్యక్షుడు మేకల రమేష్, సుదర్శన్ మేకల, బచ్చలి రవి, రాజు యాదవ్, వినయ్ గౌడ్, మహేష్, మేకల కృష్ణవేణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శారదా విద్యానికేతన్ లో జగన్నాథ రథయాత్ర వేడుకలు



**రాజేంద్ర నగర్,జులై 24, నేటి శుభోదయ :** నార్సింగి గ్రామంలోని నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శారదా విద్యానికేతన్ లో జగన్నాథ రథయాత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.రథయాత్రను డి సి సి చల్లా నరసింహా రెడ్డి,పూర్ణిమ భరత్ కుమార్,ఇస్కాన్ టెంపుల్,క్యాతం అశోక్ యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ కొట్టా వేణు గౌడ్,మాజీ కౌన్సిలర్ ఉషారాణి,క్రై రంకొండ వినోద్ కుమార్,మాజీ ఎంపీటీసీ జల్లి సాయిరాం ముదిరాజ్ లాంఛనంగా ప్రారంభించారు.రథయాత్ర స్కూల్ నుండి బయలు దేరి..లక్ష్మమ్మ గుడి వరకు సాగింది.జగన్నాధుడు బలభద్రుడు,సుభద్ర అందమైన అలంకారాలతో శోభాయమానంగా మేళతాళాల మధ్య ముఖ్య అతిధుల చేతులమీదుగా రథం మీదికి చేరుకుంది.వందల మంది విద్యార్థులు,తల్లిదండ్రులు,పురప్రముఖులు ఉత్సాహంగా రథం లాగి వారి భక్తిని చాటుకున్నారు.విద్యార్థులు జగన్నాద్,బలభద్రుడు,సుభద్ర..దశావతారాలు వేషధారణలతో అలరించారు.లెజిమ్స్,దాండియా,కోలాటాలు..ఎంతో ఉత్సాహంగా చేస్తూ మన సంస్కృతి..సాంప్రదాయాలుచాటి చెప్పారు.సుమారు రెండు వేల మందికి ప్రిన్సిపాల్ నీరజా ఆధ్వర్యంలో ప్రసాద వితరణ నిర్వహించడం జరిగిందన్నారు.

## కూకట్పల్లి టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడిగా ఎర్ర యాకన్న ఎన్నిక




**కూకట్‌పల్లి, జూలై 24, నేటి శుభోదయ :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) కూకట్పల్లి నియోజకవర్గ మహాసభ శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని భాగ్యనగర్ కాలనీ డివిజన్ పరిధి ఏఎస్ రాజు నగర్ సంక్షేమ సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కట్టెల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని కేబుల్ టీవీ, డిజిటల్ మీడియా, ప్రింట్ మీడియా సహా అన్ని మాధ్యమాలకు చెందిన అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అమలు చేసే వరకు ప్రభుత్వంతో పోరాటం కొనసాగిస్తామని అన్నారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ సమక్షంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కట్టెల మల్లేశం ఆధ్వర్యంలో టిడబ్ల్యూజేఎఫ్ కూకట్పల్లి నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్ర యాకన్న, ప్రధాన కార్యదర్శిగా నాగుల అంజిబాబు, కోశాధికారిగా షబ్బీర్, ఉపాధ్యక్షులుగా గోపి, కార్యవర్గ సభ్యులుగా నవీన్, సుజాత, నాగరాజు గౌడ్, లక్ష్మణ్ గౌడ్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు రవికుమార్, జగదీష్ గుప్తా, విద్యా వెంకట్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చైతన్య రెడ్డి, నాగరాజు గౌడ్, మహేందర్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది బాలరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేటలో చోళ గోల్డ్ లోన్ బ్రాంచ్ ప్రారంభం



**శామీర్ పేట, జులై 24, నేటి శుభోదయ** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్– 300 శామీర్‌పేటలో చోళ గోల్డ్ లోన్ బ్రాంచ్ ను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల హెడ్ కూరపాటి వెంకట మురళీధర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శామీర్‌పేటలో తమ నూతన బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు గోల్డ్ లోన్ లో నమ్మకమైన సేవలు అందించడం చోళ లక్ష్యం అని అన్నారు. శామీర్‌పేట చుట్టుపక్కల ప్రజలకు గోల్డ్ లోన్ లో త్వరితగతిన మెరుగైన సేవలు అందించేందుకు చోళ గోల్డ్ లోన్ అందుబాటులో ఉంటుందన్నారు. వీలైన ప్రజలు బ్రాంచ్ ని సందర్శించి చోళ గోల్డ్ లోన్ సేవలు పొందాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చోళ గోల్డ్ లోన్ ఆర్.బి.ఎం డి. వెంకట రెడ్డి, ఏ.ఆర్.బి.ఎం అరుణ్ రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్, ఆపరేషన్ మేనేజర్ శ్రీకాంత్, రిలేషన్షిప్ మేనేజర్ రాఘవాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసేవరకు ఆగదు ఢిల్లీలో పోరాటం






**నిజామాబాద్ రూరల్ సిరికొండ , జులై 24, నేటి శుభోదయ :** కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసేవరకు ఢిల్లీలో పోరాటం ఆగదని★ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఆర్ రమేష్★ పేర్కొన్నారు.సిరికొండ మండలం లో దేశవ్యాపితంగా విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నాడు సిరికొండలో విధ్యాసంస్థల బంద్ విజయ వంతం అయింది. మండలంలోని సిరికొండ తో పాటు తూంపల్లి, కొండాపూర్, గడ్కోల్, రావుట్ల తదితర గ్రామాల్లో గల ప్రభుత్వ,ప్రయివేట్ పాఠశాలలు బంద్ పెట్టడంతో జాతీయ విధ్యసంస్థల బంద్ కార్యక్రమం విజయవంతం అయింది. విధ్యసంస్థల బంద్ సందర్భంగా సీపీఐ(ఎం. ఎల్) మాస్ లైన్ సిరికొండ మండల నాయకులు ఆర్ రమేష్మాట్లాడుతు కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని పాలన మొత్తం అస్తవ్యస్థం అయ్యాయని అందులో భాగంగానే విధ్య వ్యవస్థ మొత్తం నిర్వీర్యం చేశారు అన్నారు. బిజెపి 13 ఏళ్ల పాలనలో విధ్యవ్యవస్థ పూర్తిగా ధ్వంసం అయింది అన్నారు. అందులో భాగంగానే నీట్ పేపర్స్ వందల సంఖ్యలో లిక్స్ జరిగాయాని ఆయన పేర్కొన్నారు. అసమర్ధ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలనీ, నీట్ పేపర్స్ లీక్ తో ఆత్మహత్య చేసుకున్న బాధిత కుటుంబంకు నష్టపరిహారం ఇవ్వాలని, విద్యార్థులు, యువత పెద్దఎత్తున పోరాడుతున్నారని అందులో భాగంబానే ఈరోజు విధ్యసంస్థల బంద్ పిలుపును ఇవ్వడం జరిగింది అన్నారు. పి డీ ఎస్(PDS) మండల అధ్యక్షుడు మారుపాక రాజేశ్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్న నీట్ (NEET) పరీక్ష లీకేజీని అరికట్టడంలో విఫలమైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిర్వహిస్తున్న ధర్నాని, పార్లమెంట్ మార్చిని పోలీసులతో విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయించడం దుర్మార్గమని, ఇది కేంద్ర ప్రభుత్వం యొక్క చేతకాని అసమర్ధ పాలనకు నిదర్శనమని దుయ్యబట్టారు.ఈ ఘటనల వల్ల మనస్తాపంతో మృతిచెందిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం. ఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు ఆర్ దామోదర్ సీపీఐ(ఎం. ఎల్) మాస్ లైన్★ సిరికొండ మండల నాయకులు, బి కిషోర్,★ నితిన్, రాజు, చరణ్, నర్సా గౌడ్, రామా గౌడ్ ఇ రమేష్, పి ఎల్లయ్య, జే రాజు★ లు పాల్గొన్నారు.

## సింగరేణి భవిష్యత్తుకు ప్రభుత్వం అండ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 24, నేటి శుభోదయ :** సింగరేణి సంస్థను లాభాల బాటలో నడిపించడం అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, యాజమాన్యం అందరి ఉమ్మడి బాధ్యత అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సింగరేణి భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, సంస్థ అభివృద్ధికి అవసరమైన ప్రతి నిర్ణయానికి పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.శుక్రవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఎస్‌సీసీఎల్, టీఎస్‌జెన్‌కో ఉన్నతాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి 130 ఏళ్ల చరిత్ర కలిగిన సంస్థ అని, పెరుగుతున్న పోటీని దృష్టిలో ఉంచుకుని నాణ్యత, ఉత్పాదకత, ఆధునిక సాంకేతికత, వ్యయ నియంత్రణపై దృష్టి సారించాలని సూచించారు.బీఎస్‌ఎన్‌ఎల్ ఉదాహరణను ప్రస్తావిస్తూ పోటీని సమర్ధంగా ఎదుర్కొనకపోతే ప్రభుత్వ రంగ సంస్థలు వెనుకబడే ప్రమాదం ఉందన్నారు. అలాంటి పరిస్థితి సింగరేణికి రాకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు.జెన్‌కోతో పాటు ఇతర విద్యుత్ సంస్థలకు నాణ్యమైన బొగ్గు సరఫరా చేయాలని, బొగ్గులో మట్టి, రాళ్లు కలవకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే బొగ్గు వాషింగ్ చేపట్టి యాష్ కంటెంట్ తగ్గించాలని ఆదేశించారు. శాస్త్రీయ బ్లెండింగ్ ద్వారా వినియోగదారుల విశ్వాసాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు.గత దశాబ్దంలో కొత్త బొగ్గు బ్లాకుల అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదని పేర్కొన్న భట్టి, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త బ్లాకుల అభివృద్ధిని వేగవంతం చేయాలని సూచించారు.రాబోయే కాలంలో సింగరేణి కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా థర్మల్ పవర్, సోలార్, పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో విస్తరించాలని సూచించారు. లిథియం, కోబాల్ట్, రేర్ ఎర్త్ వంటి క్రిటికల్ మినరల్స్ అన్వేషణ, విదేశాల్లో మైనింగ్ అవకాశాలపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.సింగరేణి బోర్డు సమావేశాలు భవిష్యత్ విస్తరణ, పెట్టుబడులు, సాంకేతిక ఆధునీకీకరణపై చర్చించే వేదికగా మారాలని, కార్పొరేట్ సంస్థల తరహాలో స్పష్టమైన లక్ష్యాలతో పనిచేయాలని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో జాప్యానికి తావులేకుండా పెండింగ్ అంశాలను ప్రత్యేక కార్యాచరణతో పరిష్కరించాలని సూచించారు.ఎల్–నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని, తెలంగాణలో అత్యధిక ఆదాయం ఆర్జించే ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే సంస్థగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ అంకిత్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఎస్‌సీసీఎల్ సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్, టీఎస్‌జెన్‌కో సీఎండీ హరీష్, సింగరేణి డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ మరియు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలోఎల్ నీనో ప్రభావం అవగాహన



**నిజామాబాద్ రూరల్ సిరికొండ , జులై 24, నేటి శుభోదయ :** సిరికొండ మండలంలో వ్యవసాయ శాఖ మరియు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో సిరికొండ రైతు వేదికలో మండలంలోని రైతులకు ఎల్ నీనో ప్రభావంపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ఈ సంవత్సరం సాధారణం కంటే తక్కువ వర్షపాతం కురిసే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులలో రైతులు పూర్తిస్థాయిలో వరి పంట సాగు చేయడం తక్కువ చేసుకోవాలని సూచించారు. ఆరతడి పంటలైన మొక్కజొన్న, సోయా, మినుము, పెసర, తోగరు మరియు కూరగాయలు వంటి పంటల సాగు చేయాలి. ఒక ఎకరం వరి పంట సాగు చేయడానికి అవసరపడే నీటితో మూడు ఎకరాల ఆరుతడి పంటలను పండించవచ్చు. రైతులు వర్షపు నీటిని సంరక్షించడానికి బోర్ వద్ద ఇంకుడు గుంతలు, పంట పొలాలలో ఫామ్ పాండ్ నిర్మించుకోవాలి. రైతులు వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇస్తున్న సూచనలను అనుసరిస్తూ పంటలను ఎంపిక చేసుకోవాలి. రైతులు ఆయిల్ ఫాం సాగు పైన ముగ్గు చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరికొండ సర్పంచ్ మల్లెల సాయిలు, పిఎసిఎస్ చైర్మన్ గంగాధర్, హెచ్ ఈ ఓ సాగర్, ఎం ఏ ఓ నరసయ్య, aeo కృష్ణ, నిఖిల్, మోహన్, ప్రణతి, శివాని మరియు రైతులు పాల్గొనారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# నీరుపేదల ఆరోగ్యమే నా ప్రథమ లక్ష్యం.. భాస్కర్ నాయక్

**మిడ్జిల్, జులై 24, నేటి శుభోదయ :** జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రజలకు జర్పుల భాస్కర్ నాయక్ వైద్య పరంగా భరోసాగా నిలుస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన చికిత్స పొందలేని పరిస్థితుల్లో వారికి అండగా నిలుస్తూ, వైద్య సేవలు అందేలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. దీంతో నియోజకవర్గ ప్రజల్లో ఆయనపై ప్రత్యేకమైన అభిమానం, నమ్మకం ఏర్పడింది.ఇటీవల జడ్చర్ల పట్టణనికి చెందిన వరుణ్ సందీప్ కు 15,000, మల్లేపల్లి గ్రామానికి చెందిన రాజు నాయక్ కు 50,000, వేల రూపాయలను హాస్పిటల్ చికిత్స నిమిత్తం అందించి బాధిత కుటుంబాలకు. భరోసా కల్పించారు.నియోజకవర్గంలో ఎవరైనా ప్రమాదానికి గురైనా, తీవ్రమైన అనారోగ్యానికి లోనైనా సమాచారం అందగానే వెంటనే స్పందించి బాధితులను సమీప ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆస్పత్రులకు తరలించే ఏర్పాట్లు చేయడంతో పాటు, అవసరమైతే వైద్య ఖర్చులకు కూడా తన సొంత నిధుల నుంచి ఆర్థిక సహాయం అందిస్తున్నారని గ్రామస్థులు చెబుతున్నారు.వైద్య సహాయం కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ఆయన నిరంతరం అందుబాటులో ఉంటున్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే భావనతో గ్రామ ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు కూడా భాస్కర్ నాయక్ కృషి చేస్తున్నారు. అవసరమైన సందర్భాల్లో వైద్య శిబిరాల నిర్వహణకు సహకరించడం, పేదలకు మందులు అందించడం, రక్తదానం వంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా సమాజ సేవలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు.తాగునీరు, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తూ సేవలు అందిస్తున్న భాస్కర్ నాయక్‌ను ప్రజలు తమ కుటుంబ సభ్యుడిలా భావిస్తున్నారు. "సమస్య వచ్చినప్పుడల్లా ముందుగా గుర్తుకు వచ్చేది భాస్కర్ అన్నే" అని స్థానికులు చెబుతున్నారు.ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ, సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న భాస్కర్ నాయక్ సేవలు నియోజకవర్గ





ప్రజలకు కొండంత అండగా మారాయి. ఇలాంటి సేవాభావం కలిగిన నాయకులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని స్థానికులు ప్రశంసిస్తున్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి..శంషాబాద్‌లో ఏబీవీపీ ఆందోళన



**రాజేంద్ర నగర్,జులై 24, నేటి శుభోదయ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శంషాబాద్ జిల్లా ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరసన నిర్వహించారు.పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కోటి ప్రదీప్ మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.11,000 కోట్ల స్కాలర్షిప్స్,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని ఆరోపించిన ఆయన,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ప్రధాన లక్ష్యాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య,యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కూడా ఒకటేనని గుర్తు చేశారు.ప్రభుత్వాలు మారుతున్నా విద్యార్థుల సమస్యలు మాత్రం అలాగే కొనసాగుతున్నాయని అన్నారు.ఉచిత పథకాల కంటే విద్యార్థుల విద్యకు ప్రాధాన్యత ఇచ్చి పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్షిప్‌లు ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదని,అవి విద్యార్థుల రాజ్యాంగబద్ధమైన హక్కులని కోటి ప్రదీప్ స్పష్టం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలను విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ వారి భవిష్యత్తుతో రాజకీయం చేస్తే ఏబీవీపీ సహించదని పేర్కొన్నారు.

# 26న వురిమళ్ల సునంద ఉద్యోగ విరమణ ఆత్మీయ కలయిక

**ఖమ్మం, జులై 24, నేటి శుభోదయ :**
ఈ నెల 26న ప్రముఖ రచయిత వురిమళ్ల సునంద ఉద్యోగ విరమణ ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు భోగోజు ఉపేందర్‌రావు, అక్షరాల తోవ సాహిత్య సంస్థ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసురోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని బోడేపూడి విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయురాలిగా, పాఠ్య పుస్తక రచయితగా, బాలసాహితీవేత్తగా, రచయితగా వురిమళ్ల సునంద పేరొందారని తెలిపారు. తను పని చేసిన ప్రతి పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ తన సోదరి జ్ఞాపకార్థం బహుమతులు అందచేసేవారని, బాలకవులను తయారు చేశారని పేర్కొన్నారు. అనేక మార్లు విద్యార్థుల్లో దాగి వున్న సాహిత్య ప్రతిభను వెలికి తీసి వారి రచనలను తన సొంత ఖర్చుతో పుస్తకాలుగా ముద్రించారని తెలిపారు. వురిమళ్ల ఫౌండేషన్‌ను స్థాపించి అటు బాలసాహిత్యాన్ని, ఇటు వర్ధమాన కవులను పోత్సహిస్తూ సాహితీ సేవ చేస్తున్నారని పేర్కొన్నారు. గత 8 సంవత్సరాలుగా వురిమళ్ల పద్మజ, వురిమళ్ల శ్రీరాములు స్మారకార్థం అంతర్జాతీయ స్థాయిలో కవితల, కథల పోటీలు నిర్వహించి నగదు బహుమతులు అందజేయడమే గాకుండా విజేతల రచనలను పుస్తకాలుగా ముద్రించారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని లబ్ధప్రతిష్టులైన సాహితీవేత్తలకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారం అందచేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని తెలిపారు. అటు ఉపాధ్యాయురాలిగా, ఇటు సాహితీవేత్తగా వురిమళ్ల సునంద ఎనలేని సేవలు చేసి కీర్తిప్రతిష్టలు పొందారని, ఆమెతో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకునేందుకు ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు, సాహిత్యాభిమానులు, కవులు, రచయితలు హాజరై జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.



# సిరికొండలో కేటీఆర్ జన్మదిన వేడుకలు : పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, జులై 24, నేటి శుభోదయ :** భారత రాష్ట్ర సమితి (BRS) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (KTR) జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం సిరికొండ మండల కేంద్రంలో వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని (గవర్నమెంట్ హాస్పిటల్) రోగులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మల్లెల సాయిచరన్ మాట్లాడుతూ... కేటీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన ఆయురారోగ్యాలతో మున్ముందు మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజానాయకుడిగా కేటీఆర్ సమాజానికి చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు భూషణ్ రెడ్డి, దయానంద్ మైలారం, మహేందర్, సుమన్, సందీప్, సురేందర్ రెడ్డి, జనార్ధన్, మహేష్, రాజులు, చంటి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అణచివేతకు వ్యతిరేకంగా బీఆర్ఎస్వీ నిరసన.. పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజ్‌గిరి, జులై 24, నేటి శుభోదయ :**
ఢిల్లీలో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అణచివేత విధానాలను నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావుతో కలిసి నిరసనలో పాల్గొని విద్యార్థులకు సంఘీభావం ప్రకటించారు.అంతకు ముందు ఆల్వాల్ సర్కిల్‌లో కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆల్వాల్ నుంచి ఆనంద్‌బాగ్, మల్కాజ్‌గిరి మీదుగా వందలాది వాహనాలతో భారీ ర్యాలీగా బయలుదేరి ఇందిరా పార్కు ధర్నా చౌక్‌కు చేరుకుని నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల గొంతును అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. తమ హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అణచివేత చర్యలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి, భావ ప్రకటనా స్వేచ్ఛతో పాటు రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, మురుగేష్, జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, జీకే హనుమంతరావు, మేకల రాము యాదవ్, అనిల్ కిషోర్ గౌడ్, అమీనుద్దీన్, డోలి రమేష్, శ్రీధర్ గౌడ్, సురేష్, భాస్కర్ రెడ్డి, అరవింద్, శ్రీనివాసులు, ప్రభాకర్ గౌడ్, చిన్న యాదవ్, శివ గౌడ్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, చిందం శ్రీనివాస్, నిర్ణీత్ రెడ్డి, హేమంత్ రెడ్డి, వంశీ ముదిరాజ్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, గౌస్ ఇమ్రాన్, నర్సింగ్ రావు, శోభాతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# వెల్జాల్‌లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు : పాల్గొన్న మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్



**తలకొండపల్లి, జులై 24, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకల్లో తలకొండపల్లి మండల మాజీ ఎంపీపీ సి.ఎల్. శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేటీఆర్ అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. పార్టీ కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు శివ విజయ్ కుమార్ గుప్తా,జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ముజిబూరు రెహమాన్ బాలస్వామి వార్డు సభ్యులు శేఖర్,సుభాన్,చెన్నకేశవులు బిఆర్ఎస్ గ్రామ నాయకులు దుబ్బ గణేష్, దూళ్ళ శ్రీశైలం,సత్యం గౌడ్, నరేందర్ గౌడ్పార్టీ ప్రతినిధులు ప్రొద్దుటూరు రాజుగుప్త, కూన శ్రీను గుప్తా, కుమ్మరి బుచ్చయ్య,పాపయ్య,జంగయ్య, సంపత్యువజన నాయకులు చీపిరి రమేష్, చీపిరి కృష్ణ, నీరడి జగన్, మారుతి ప్రసాద్, సుల్తాన్పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు తదితరులు ఉన్నారు.

# మిడ్జిల్ మండల కేంద్రంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**మిడ్జిల్, జులై 24, నేటి శుభోదయ :**
మిడ్జిల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పేదలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేయడంతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో కేటీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. యువతకు ఆదర్శంగా నిలుస్తూ రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న నాయకుడిగా కేటీఆర్‌ను అభివర్ణించారు. ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ఏన్కూర్, జులై 24, నేటి శుభోదయ :**
వైరా నియోజకవర్గం నాయకురాలు బానోత్ మనీషా మదన్ లాల్ ఆదేశాల మేరకుబిఆర్ఎస్ పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఏన్కూర్ మండల కేంద్రంలో ప్రధాన సెంటర్లో ఘనంగా నిర్వహించారు. పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ..... రాష్ట్ర అభివృద్ధికి ప్రజాసేవకు , నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తున్న యోధుడు కేటీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకుడు దేవదాస్ , సాంబయ్య ,రైలు, చీటి కోటేశ్వరరావు, బుల్లయ్య, కృష్ణా, పుల్లయ్య, నరసారావు బండ చిట్టి తదితరులు పాల్గొన్నారు.

# ధర్పల్లిలో విద్యాసంస్థల బంద్ ప్రశాంతం

## : ఎన్ ఎస్ యూ ఐ యూత్ కాంగ్రెస్ నిరసన



**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి , జులై 24, నేటి శుభోదయ :**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ (NEET) పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజ్ ఘటనను నిరసిస్తూ, అలాగే ఢిల్లీలో శాంతి యుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులపై పోలీసుల లాఠీఛార్జీకి వ్యతిరేకంగా ధర్పల్లి మండల కేంద్రంలో గురువారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. NSUI మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ బంద్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ పాఠశాల/కళాశాల, మరియు డిగ్రీ కళాశాలలను సందర్శించి, పాఠశాలలు, కళాశాలలను మూసివేయించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నీట్ లీకేజీకి బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ... విద్యార్థుల ఆందోళనలకు మద్దతుగా ధర్పల్లిలో నిర్వహించిన ఈ విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తయిందన్నారు. బంద్ పిలుపునకు స్పందించి, కళాశాలలను స్వచ్ఛందంగా మూసివేసి సహకరించిన యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు సంఘాల నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో NSUI, యూత్ కాంగ్రెస్ నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# వెల్జాల్ లో వైభవంగా 'రాఘవేంద్ర చాయ్ అడ్డ, టిఫిన్ సెంటర్' ప్రారంభం



**తలకొండపల్లి, జులై 24, నేటి శుభోదయ :**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'రాఘవేంద్ర చాయ్ అడ్డ,టిఫిన్ సెంటర్, బిర్యాని పాయింట్' అత్యంత వైభవంగా ప్రారంభమైంది. గ్రామానికి చెందిన ఆప్తమిత్రులు చింతకాయల రాము ముదిరాజ్, జి. రవి ముదిరాజ్, మరియు ఆయిల్ రాఘవేంద్ర గౌడ్ కలిసి ఉమ్మడిగా ఈ వ్యాపార సముదాయాన్ని అందుబాటులోకి తెచ్చారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిజెపి, బిఆర్ఎస్, మరియు కాంగ్రెస్ పార్టీల స్థానిక ముఖ్య నాయకులు రాజకీయాలకు అతీతంగా హాజరయ్యారు.విచ్చేసిన ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులకు హోటల్ నిర్వాహకులు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత ప్రజలకు, ప్రయాణికులకు ఒకే చోట నాణ్యమైన టిఫిన్లు, రుచికరమైన బిర్యానీ, వేడివేడి చాయ్ అందించేందుకు యువకులు ఇలా కలిసికట్టుగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ హోటల్ ప్రజల ఆదరణ పొంది, నిర్వాహకులకు మంచి లాభాలు తెచ్చిపెట్టాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని సరికొత్త వసతులతో హోటల్ ఏర్పాటు చేసిన ముగ్గురు మిత్రులను అభినందించారు.

# ఢిల్లీలో రెండో రోజు కేంద్ర మంత్రులను కలిసిన బీఆర్ఎస్ MLA లు .. సంగారెడ్డి



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 24, నేటి శుభోదయ :**
ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, గజేంద్ర సింగ్ షెకావత్, భూపేంద్ర యాదవ్‌లను కలిసిన ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్‌రావుజాతీయ రహదారి–65పై ప్రమాదాల నివారణ కోసం నిజాంపూర్ ఎక్స్ రోడ్, అరూర్ జంక్షన్ల వద్ద తక్షణమే ఫ్లైఓవర్లు నిర్మించాలని రోడ్డు రవాణా శాఖ మంత్రి గడ్కరీకి వినతి.11వ శతాబ్దపు నందికంది, కలబ్‌గూర్ పురాతన ఆలయాలను హెరిటేజ్ పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి, నిధులు కేటాయించాలని పర్యాటక శాఖ మంత్రి షెకావత్‌కు విజ్ఞప్తి.వందలాది పక్షి జాతులకు నిలయమైన మంజీరా డ్యాంను 'అమృత్ ధరోహర్' కింద జాతీయస్థాయి ఎకో–టూరిజం కేంద్రంగా మార్చాలని పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌కు ప్రతిపాదన.మంజీరా వెట్‌ల్యాండ్‌కు ప్రతిష్టాత్మక 'రామ్‌సార్' గుర్తింపు తీసుకురావాలని విజ్ఞప్తి.కొండాపూర్ పురావస్తు మ్యూజియాన్ని జాతీయ స్థాయి వారసత్వ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలిప్రజల భద్రత, చారిత్రక కట్టడాల పరిరక్షణ, పర్యావరణ అభివృద్ధిపై ఎమ్మెల్యేలు ఇచ్చిన వినతుల పట్ల సానుకూలంగా స్పందించిన ముగ్గురు కేంద్ర మంత్రులు.........................................................సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు శుక్రవారం న్యూఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. పార్లమెంట్ ప్రాంగణంలోని వారి ఛాంబర్లలో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ,గజేంద్ర సింగ్ షెకావత్,భూపేంద్ర యాదవ్‌లను వేర్వేరుగా కలిసి తమ ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టులపై వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగాMLA చింత ప్రభాకర్ కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన ప్రధాన అంశాలు....జాతీయ రహదారి–65పై సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని నిజాంపూర్ ఎక్స్ రోడ్, ఆరూర్ గ్రామ జంక్షన్ల వద్ద వెంటనే ఫ్లైఓవర్లు (గ్రేడ్ సెపరేటర్లు) నిర్మించాలని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు.నిజాంపూర్ ఎక్స్ రోడ్ అనేది ముబారక్‌పూర్, వెల్టూర్, నిజాంపూర్, కొల్కూర్, పొట్టిపల్లి, మాచిరెడ్డిపల్లి గ్రామాలను అనుసంధానించే కీలక కూడలి అని, అలాగే ఆరూరు జంక్షన్ కూడా పరిసర గ్రామాలను జాతీయ రహదారితో కలిపే ప్రధాన మార్గమని వివరించారు.ఈ కూడళ్ల మీదుగా నిత్యం భారీ సరుకు రవాణా వాహనాలు, స్కూల్ బస్సులు, వ్యవసాయ వాహనాలు పెద్ద ఎత్తున రాకపోకలు సాగిస్తుంటాయని, ఫ్లైఓవర్లు లేకపోవడం వల్ల తరచూ జరుగుతున్న ఘోర ప్రమాదాల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రోజురోజుకు ట్రాఫిక్ పెరుగుతున్న దృష్ట్యా, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు జాతీయ రహదారి అభివృద్ధి కార్యక్రమం కింద ఫ్లైఓవర్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, తక్షణమే పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.సంగారెడ్డి మండలంలోని కలబ్‌గూర్, సదాశివపేట మండలంలోని నందికండి గ్రామాల్లో ఉన్న ప్రాచీన పురావస్తు దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కోరారు.ముఖ్యంగా 11వ శతాబ్దానికి చెందిన నందికంది దేవాలయం భారత పురావస్తు శాఖ ఆధీనంలో ఉన్న అరుదైన చారిత్రక కట్టడమని, దేశ నలుమూలల నుంచి వచ్చే పరిశోధకులు, పర్యాటకులు, భక్తుల కోసం అక్కడ సరైన మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని వివరించారు.ఈ ప్రాచీన దేవాలయాల వద్ద అప్రోచ్ రోడ్లు, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వెలుగులు, ల్యాండ్‌స్కేపింగ్, చారిత్రక సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని, కేంద్రం అమలు చేస్తున్న వారసత్వ, ఆధ్యాత్మిక పర్యాటక పథకాల్లో వీటిని చేర్చి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు.సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు సాగు, తాగునీరు అందించే అత్యంత కీలకమైన మంజీరా డ్యాంను కేంద్ర ప్రభుత్వ 'అమృత్ ధరోహర్' పథకం కింద జాతీయ స్థాయి ఎకో–టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయాలని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌ను కోరారు.మంజీరా వన్యప్రాణి అభయారణ్యం సుమారు 313 పక్షి జాతులకు, వీటిలో 117 వలస పక్షుల నిలయమని, డ్యాంలోని 9 సహజ ద్వీపాలు పక్షులు, ఇతర వన్యప్రాణుల సంతానోత్పత్తికి ఎంతో అనువైన ఆవాసాలుగా ఉన్నాయని తెలిపారు.పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా ఇక్కడ ఎకో–టూరిజం పార్క్, బర్డ్ వాచింగ్ టవర్లు, నేచర్ ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్, పర్యావరణ హిత బోటింగ్, సైక్లింగ్, వాకింగ్ ట్రాక్‌లు, క్యాంపింగ్ కాటేజీలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.మంజీరా వెట్‌ల్యాండ్‌కు ప్రతిష్టాత్మక 'రామ్‌సార్' గుర్తింపు తీసుకురావాలని, తద్వారా జీవవైవిధ్య పరిరక్షణతో పాటు పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు.సంగారెడ్డి నియోజకవర్గంలోని కొండాపూర్ పురావస్తు మ్యూజియంను ఆధునీకరించి జాతీయ స్థాయి వారసత్వ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్కు మరో ప్రత్యేక వినతిపత్రాన్ని సమర్పించారు.శాతవాహన కాలానికి చెందిన అమూల్యమైన పురావస్తు సంపదకు నిలయమైన ఈ మ్యూజియంలో మట్టి పాత్రలు, బౌద్ధ–హిందూ శిల్పాలు, నాణేలు, పూసలు, బుద్ధపాదం, శాసనాలు వంటి అరుదైన చారిత్రక వస్తువులు భద్రపరచబడి ఉన్నాయని వివరించారు.మ్యూజియాన్ని ఆధునీకరించి డిజిటల్ గ్యాలరీలు, ఇంటరాక్టివ్ ఎగ్జిబిషన్లు, విజిటర్ ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్, లైట్ అండ్ సౌండ్ షో ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ల్యాండ్‌స్కేపింగ్, సుందరీకరణ, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, క్యాఫెటీరియా, పరిశోధన & విద్యా కేంద్రాలు, హస్తకళల విక్రయ కేంద్రాలు, జ్ఞాపికల దుకాణాలు ఏర్పాటు చేసి కేంద్ర హెరిటేజ్ టూరిజం సర్క్యూట్‌లో చేర్చి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల ప్రాణ భద్రత, చారిత్రక కట్టడాల పరిరక్షణ, పర్యావరణ పర్యాటకం ప్రాముఖ్యతను వివరిస్తూ ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్‌రావు చేసిన ప్రతిపాదనలను కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, గజేంద్ర సింగ్ షెకావత్, భూపేంద్ర యాదవ్‌లు సావధానంగా విన్నారు. ఈ మూడు కీలక ప్రాజెక్టుల అభివృద్ధిపై వారు సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యేలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, భాస్కర్ ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించిన సదాశివపేట ఉపాధ్యాయులు

## -ప్లాస్టిక్ ప్లేట్ల స్థానంలో స్టీల్ ప్లేట్ల లో భోజనం



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 24, నేటి శుభోదయ :**
పర్యావరణ పరిరక్షణలో భాగంగా సదాశివపేట మండల విద్యాధికారి ఎన్. శంకర్ పిలుపు మేరకు ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలిచారు. సదాశివపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటున్న ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన సమయంలో ప్లాస్టిక్ పేపర్ ప్లేట్లకు బదులుగా స్టీల్ ప్లేట్లలో భోజనం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎన్. శంకర్ మాట్లాడుతూ,ప్లాస్టిక్ పర్యావరణానికి పెనుముప్పుగా తయారవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, ప్రత్యామ్నాయ మార్గాలపై అవగాహన కల్పించాలని కోరారు. చిన్న చిన్న మార్పులతోనే పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని, ఉపాధ్యాయులే సమాజానికి మార్గదర్శకులు కావాలని పిలుపునిచ్చారు.మన మండలానికి చెందిన నిజాంపూర్ కాలనీ ప్రాథమిక పాఠశాలకు 2025 సంవత్సరం లో పర్యావరణ పరిరక్షణ లో రాష్ట్ర స్థాయి పురస్కారం లభించిందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా స్టీల్ ప్లేట్లు వాడడం పట్ల మండల విద్యాధికారి శంకర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులతో పాటు సమాజంలో కూడా ప్లాస్టిక్ నిషేధంపై చైతన్యం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో నిజాంపూర్ కాలనీ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ,సి.ఆర్.పి లు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

## మల్కాజ్‌గిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి వేగంవైద్య సేవల విస్తరణ

### -మౌలిక సదుపాయాల కల్పనపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమీక్ష

**మల్కాజ్‌గిరి, జూలై 24, నేటి శుభోదయ :** మల్కాజ్‌గిరి ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించే ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమగ్ర సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, వైద్యాధికారులు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల విస్తరణ, వైద్య సేవల మెరుగుదలపై చర్చించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సౌకర్యాలను అత్యవసరంగా కల్పించాలని అధికారులను ఆదేశించారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణను ప్రభుత్వ, సామాజిక బాధ్యత నిధులతో శాస్త్రీయంగా చేపట్టాలని సూచించారు. నేత్ర శస్త్రచికిత్సల కోసం ప్రత్యేక శస్త్రచికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేసి చికిత్సల్లో జాప్యాన్ని నివారించాలని తెలిపారు.ఆసుపత్రిలో అదనపు విద్యుత్ లైన్, ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా వ్యవస్థ ఏర్పాటు చేసి మంజూరైన 250 కేవీఏ జనరేటర్‌ను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. దీంతో సీటీ స్కాన్, తీవ్ర చికిత్స విభాగం, ఆక్సిజన్ ప్లాంట్, శస్త్రచికిత్స గదులు నిరంతరాయంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం మంజూరైన సీటీ స్కాన్ యంత్రాన్ని అవసరమైన సాంకేతిక సిబ్బంది నియామకం ద్వారా వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు.క్యాన్సర్ బాధితులకు మెరుగైన సేవల కోసం పూర్తి స్థాయి జిల్లా క్యాన్సర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించాలని సూచించారు. ఆశా కార్యకర్తలకు రాత్రి బస సౌకర్యం కల్పించడంతో పాటు అంబేద్కర్ నగర్, సూర్యనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న నర్సింగ్ పోస్టులను భర్తీ చేసి మాతా–శిశు ఆరోగ్య సేవలకు అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు.ఆసుపత్రి నాలుగో అంతస్తుకు వెళ్లే లిఫ్ట్‌ను వెంటనే మరమ్మతు



చేయాలని, కోవిడ్ సమయంలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ఉత్పత్తి కేంద్రాన్ని పునరుద్ధరించాలని సూచించారు. కుటుంబ దత్తత కార్యక్రమంలో భాగంగా బాలికలకు హెచ్‌పీవీ టీకాకరణను విస్తరించాలని, బొల్లారం ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వ భూమి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేసి ఆయుష్, యునాని సేవలను విస్తరించాలని అధికారులను కోరారు. నేరేడుమెట్ ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వ భూమి కేటాయించిన జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మల్కాజ్‌గిరి ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించే ఆదర్శ ప్రభుత్వ ఆసుపత్రిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు వైద్య సేవల విస్తరణకు ప్రభుత్వం, సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ నిరంతరం కృషి చేస్తామని చెప్పారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆనంద్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధా, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహాలక్ష్మి , వైద్యులు, రెడ్‌క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజ్‌పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలికేంద్ర

### విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

**సదాశివపేట, జూలై 24, నేటి శుభోదయ :**
నీట్ (NEET) పేపర్ లీకేజ్ కుంభకోణం, విద్యార్థులపై జరుగుతున్న అన్యాయాలకు నిరసనగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈరోజు సదాశివపేట పట్టణంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీ అనంతరం సదాశివపేట బస్టాండ్ వద్ద విద్యార్థులతో కలిసి రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి టి. అనిల్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్షలో పేపర్ లీకేజ్ జరగడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును గాలికొదిలేసి పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైన కేంద్ర ప్రభుత్వం దీనికి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.ఈ నెల 20వ తేదీన ఢిల్లీలో తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత అమానుషమని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తీవ్రంగా ఖండించారు. విద్యార్థులపై లాఠీచార్జి చేయడం ద్వారా వారి గొంతును అణచివేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం అత్యంత దుర్మార్గమని అన్నారు. విద్యార్థులపై లాఠీచార్జి చేసిన పోలీసు అధికారులపై వెంటనే చర్యలు తీసుకొని, బాధ్యులను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.అలాగే, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజ్‌కు సంబంధిత వ్యక్తులందరిపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) పనితీరుపై స్వతంత్ర విచారణ నిర్వహించాలని కోరారు.వి





ద్యార్థుల్లో నెలకొన్న ఆందోళనలను వెంటనే పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం విద్యార్థి సంఘాలు, విద్యార్థి ప్రతినిధులతో తక్షణమే చర్చలు జరిపి వారి సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పారదర్శకమైన, నమ్మకమైన పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో భాను అఖిల్ కానీ భారత్ అఖిల్ పాండు భవాని తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం , జూలై 24, నేటి శుభోదయ :**
మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాలతో మాజీ డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ, ఖమ్మం నగర బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు, బి రెడ్డి నాగచేంద్ర రెడ్డి, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, మాజీ కార్పొరేటర్లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఖమ్మం మమత హాస్పిటల్ నందు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది. అదేవిధంగా 15వ డివిజన్ పుట్టకోట ప్రైమరీ స్కూల్ నందు యూత్ నాయకులు గాదె అనిల్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు 200 స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగింది. 53వ డివిజన్ గాయత్రి మానసిక వికలాంగుల సదన్ నందు కేక్ కట్ చేసి పిల్లలకు భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూఈ రోజు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ప్రజల అభిమాన నాయకుడు, యువతకు స్ఫూర్తి ప్రదాత కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినం సందర్భంగా ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది.కేటీఆర్ రాజకీయాలను కేవలం అధికారానికి పరిమితం చేయకుండా, ప్రజా సేవను లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్న నాయకుడు. యువతకు అవకాశాలు కల్పించడం, పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం, సమాచార సాంకేతిక రంగంలో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం వంటి అంశాల్లో ఆయన చేసిన కృషిని ప్రజలు గుర్తుంచుకుంటారు.తెలంగాణ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉండే నాయకత్వం కేటీఆర్ ది. అందుకే ఆయన జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా, రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, పండ్ల పంపిణీ, మొక్కల నాటడం, రోగులకు అవసరమైన సేవలు వంటి సామాజిక సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం మా పార్టీ సంప్రదాయం.కేటీఆర్ కి భగవంతుడు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు





ప్రసాదించాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మీడియా మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు నాగండ్ల కోటి, కూరాకుల వలరాజు, శీలంశెట్టి వీరభద్రం, బిక్కసాని ప్రశాంత లక్ష్మి , మచ్చ నరేందర్, ఊట్కూరి రవికాంత్, బొమ్మెర రామ్మూర్తి, మహమ్మద్ తాజుద్దీన్, దేవ భక్తిని కిషోర్,మాజీ కౌన్సిలర్ కొప్పెర నరసింహారావు,బోజెడ్ల రామ్మోహన్, మాటేటి కిరణ్,షకీన, పాషా, సత్తార్మియా, తొట్టి కొమురయ్య,గొల్లపూడి రాంప్రసాద్, వాంకుడోత్ సురేష్,హెచ్చు ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## హుస్సేన్‌నగర్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా తినేటి జీవన్ ఏకగ్రీవ ఎన్నిక



**నిజామాబాద్ రూరల్ సిరికొండ , జులై 24, నేటి శుభోదయ :** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి ఆ దేశాల తో, హుస్సేన్‌నగర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో తినేటి జీవన్‌ను గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు తినేటి జీవన్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డికి, పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.అనంతరం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తినేటి జీవన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో గ్రామంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. పార్టీ అభివృద్ధి, ప్రజాసేవలో సమష్టిగా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు

## ఆదర్శ పాఠశాలలో గోరింట పండుగ సందడి



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, జులై 24, నేటి శుభోదయ :** పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల సిరికొండలో గోరింటాకు పండుగ కార్యక్రమం ఏకో క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి గోరింటాకు ఆరోగ్య ,ఔషధ ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. తెలుగు సంస్కృతి లో ఆషాడ మాసంలో మహిళలు జరుపుకునే ప్రత్యేక వేడుక గోరింటాకు పండుగని పేర్కొన్నారు.సిరికొండ మండలంలోని పిఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో గోరింటాకు మొక్కల పెంపకం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డిపేర్కొన్నారు. గోరింటాకు అతివల చేతుల అందాన్ని మరింత పెంచటంతో పాటు ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టడం జరుగుతుందని అన్నారు మహిళలు ఆషాడమాసం గోరింటాకు పెట్టుకోవడం సాంప్రదాయమని అన్నారు. గోరింటాకు గౌరీదేవికి ప్రతీక అని తెలిపారు. భారతీయులు పాటించే ప్రతి ఆచారం వెనుక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని అన్నారు. వర్షాకాలంలో వచ్చే వాతావరణ మార్పుల వల్ల చేరే అధిక వేడి, అనారోగ్య సమస్యలను గోరింటాకు తగ్గిస్తుందని అన్నారు. మహిళలు ఎక్కువగా నీటితో పని చేస్తుంటారు అని,. దీని వలన తొందరగా వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని అన్నారు. సూక్ష్మజీవులు అంటు వ్యాధులు ఆషాడ మాసం లో తొందరగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని అన్నారు. పొలాలు వరి నాట్లలో పనిచేసేటప్పుడు కాళ్లు చేతులకు సోకే ఇన్ఫెక్షన్ బ్యాక్టీరియా నుంచి గోరింట రక్షణగా ఉంటుందన్నారు.గోరింటాకు పెట్టుకుంటే అనారోగ్యం బారిన పడకుండా ఉండవచ్చని ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలు అందరూ రోటు లో గోరింట ఆకు దంచి, చేతులకు పెట్టుకొని ఆనందంగా గోరింట పండగను జరుపుకున్నారని ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి తెలిపారుఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సౌమిత్రి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హేమలత, రమేష్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ఏన్కూర్, జులై 24, నేటి శుభోదయ :** వైరా నియోజకవర్గ నాయకులు బాదావత్ బాలాజీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలుఏన్కూరు మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ నాయకులు బాదావత్ బాలాజీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేటీఆర్ దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .....తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, పారిశ్రామిక రంగ ప్రోత్సాహం, ఐటీ రంగ విస్తరణ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో కేటీఆర్ సేవలు విశిష్టమైనవని కొనియాడారు. ఆయన నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతమై ప్రజలకు మరింత చేరువవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు యండ్రాతి మోహన్‌రావు, నామ వెంకయ్య, ఎస్.కే. ఖాసీం, భూక్య బాలాజీ, కొమ్మూరి వెంకటేశ్వర్లు, వాంకుడోత్ లక్ష్మణ్, హరికృష్ణ, ఈశ్వర్ నాయక్, మాదినేని సాయి, బబ్లు, ధరావత్ కృష్ణ, భూక్య రామ, నాగరాజు, బాలస్వామి, బాదావత్ నగేష్, కొర్ర కుమార్, ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కేటీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

**ఖమ్మం, జులై 24, నేటి శుభోదయ :**
దేశ రాజధానిలో విద్యార్థులు మేధావులు ప్రజాతంత్ర వాదులు సోషలిస్టులు ప్రజాస్వామ్యంగా శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే పోలీసులు లాఠీ చార్జ్ చేయడం సరికాదని విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి వంగూరి వెంకటేష్, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి గోకినపల్లి మస్తాన్, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు రాకేష్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక శుక్రవారం దేశవ్యాప్తం వామపక్ష విద్యార్థి సంఘాలు బంద్ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ సంపూర్ణం, ప్రేవిలియన్ గ్రౌండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమోడీ ప్రభుత్వ అసమర్థత తోనే రెండవసారి నీట్ 2026 పేపర్ లీకేజీ జరిగిందని, కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుందని, అన్నారు నీట్ –2026 పరీక్ష మరోసారి అవినీతి, నిర్లక్ష్యం, కోచింగ్ మాఫియా, అధికార యంత్రాంగం కుమ్మక్కు కారణంగా విద్యార్థుల శాపంగా మారిందని, నీట్ పరీక్షను నిర్దిష్టంగా నిర్వహించలేకపోయిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని ఆయన అన్నారుఇది కేవలం ఒక పరీక్ష వైఫల్యం కాదని, మోడీ ప్రభుత్వ పాలనా వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. పారదర్శకత, డిజిటల్, ఇండియా, అమృత కాలం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, విద్యార్థులకు కనీస భద్రతతో పరీక్ష కూడా నిర్వహించలేకపోయిందని విమర్శించారు. 2024లో జరిగిన నీట్ పేపర్ లీక్ ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమైనప్పటికీ, అప్పట్లో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోలేదన్నారు. అదే నిర్లక్ష్యం




ఇప్పుడు మరింత పెద్ద స్కాం మారిందని, ఇది యాదృచ్ఛికం కాదని, పరీక్షా వ్యవస్థను కోచింగ్ మాఫియా, అవినీతి వలయం, కార్పొరేట్ ప్రయోజనాలకు అప్పగించిన కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితమన్నారు. దీనికి పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యార్థుల పక్షాన పోరాడుతున్న సోనమ్ వాంగ్ చుక్ అరెస్ట్ చేసి ఆసుపత్రికి తరలించడం దుర్మార్గమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. దేశ రాజధానిలో విద్యార్థుల ప్రజాస్వామ్యమైన వాతావరణంలో విద్యార్థులు పార్లమెంటుకి వెళ్తున్న సందర్భంగా విద్యార్థులపై ధమనకాండను ప్రదర్శించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని ఆయన హెచ్చరించారు.ఈ ఈ ప్రదర్శనకు మద్దతుగా సీసిఏ నాయకులు. రవి మారుతి,ఐవి రమణారావు. విజయ్ సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో వామపక్ష విద్యార్థి యువజన సంఘాల నాయకులు మద్దోజు శ్రావణ్, కుమార్, భరత్, నాగరాజు, నాగులమేరా, మనోజు, సాయి, రాజు, భాను, త్రినాధ్, లోకేష్, లక్ష్మణ్, వినయ్, సురేష్, సిద్దు, వెంకటేష్, గాంధీ, శ్రీకాంత్, వెంకటేష్, ఈశ్వరి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నెక్నంపూర్ లో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**రాజేంద్రనగర్,జులై 24, నేటి శుభోదయ :** భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ,నెక్నంపుర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజు వేడుకలు ఘనగ నిర్వహించారు.ఈ సందర్భంగా మణికొండ పైప్ లైన్ రోడ్డులో గల రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఆయన ఆయుర్ ఆరోగ్యాలతో విరాజిల్లుతూ,ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేయాలని పూజలు నిర్వహించడం,తదనంతరం అటు ప్రక్కనే కేక్ కటింగ్ కార్యక్రమం,అన్న ప్రసాద వితరణ జరపడినదని స్థానిక నాయకులు తెలిపారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం




**నిజామాబాద్ రూరల్ సిరికొండ, జులై 24, నేటి శుభోదయ :**
రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా సిరికొండ మండల కేంద్రంలోని స్వచ్ఛందంగా బంద్ పాటించాలని పీడీఎస్ యూ (PDSU) మండల అధ్యక్షుడు మారుపాక రాజేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు, యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్న నీట్ (NEET) పరీక్ష లీకేజీని అరికట్టడంలో విఫలమైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిర్వహిస్తున్న ధర్నాని, పార్లమెంట్ మార్చిని పోలీసులతో విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయించడం దుర్మార్గమని, ఇది కేంద్ర ప్రభుత్వం యొక్క చేతకాని అసమర్థ పాలనకు నిదర్శనమని దుయ్యబట్టారు.ఈ ఘటనల వల్ల మనస్తాపంతో మృతిచెందిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నితిన్, రాజు, చరణ్, నర్సా గౌడ్, రామా గౌడ్ మరియు విద్యార్థి, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం నిర్బంధకాండను వెంటనే ఆపాలి

**ఏన్కూరు,జులై 24, నేటి శుభోదయ :**
సిపిఎం ఏన్కూరు మండల కమిటీ సమావేశం శుక్రవారం రేపల్లెవాడలో మాజీ ఎంపీటీసీ భూక్యా లచ్చు నాయక్ నివాసంలో బానోత్ బాలాజీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ..... ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, యువత చేపడుతున్న శాంతియుత ఆందోళనలపై కేంద్ర ప్రభుత్వం దమనకాండ కొనసాగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తీవ్రంగా ఖండించారు.నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలు, ప్రశ్నాపత్రాల లీకేజీపై న్యాయమైన డిమాండ్లతో విద్యార్థులు ఆందోళన చేస్తున్నప్పటికీ, వారి సమస్యలను పరిష్కరించకుండా వారిపై పోలీసు బలప్రయోగం చేయడం, తప్పుడు ప్రచారం చేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని అన్నారు.ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, విద్యార్థులు లేవనెత్తిన అన్ని డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ



యువత భవిష్యత్తుతో చెలగాటమాడే విధానాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, విద్యా వ్యవస్థలో పారదర్శకత, విశ్వసనీయతను పునరుద్ధరించాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఎం ఏన్కూరు మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, మండల నాయకులు ఏర్పుల రాములు, భూక్యా లచ్చు నాయక్, కాలసాని సాయికుమార్, షేక్ జానీ, తమ్మినేని వెంకటయ్య, నామా కృష్ణారావు, ఎనగందుల వీరభద్రం, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల వేలం, భారీగా నాటుసారా నిల్వల ధ్వంసం



**నేటిశుభోదయ తలకొండపల్లి, జూలై 24, నేటి శుభోదయ :**
రంగారెడ్డి డివిజన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు ఆమనగల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం భారీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఫ్యూచర్ సిటీ జిల్లా ఎక్సైజ్ అధికారి (డీపీఇ ఓ) శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించడంతో పాటు, భారీగా పట్టుబడిన నాటుసారా మరియు ఇతర నిల్వలను ధ్వంసం చేశారు.రూ. 1.22 లక్షలు పలికిన వాహనాల వేలం:ఆమనగల్ పరిధిలోని నాలుగు మండలాల్లో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు అధికారులు బహిరంగ వేలం నిర్వహించారు. ప్రభుత్వం ఈ వాహనాలకు కనీస ధర రూ. 89,000గా నిర్ణయించగా, వేలంలో పోటీ పడి అత్యధికంగా రూ. 1,22,130 (లక్షా ఇరవై రెండు వేల నూట ముప్పై రూపాయలు) బిడ్ దక్కించుకుంది.ఆమనగల్ చెరువులో మద్యం, నాటుసారా ధ్వంసం:వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న నాటుసారా, నల్లబెల్లం, పటిక, మద్యం మరియు బీరు బాటిళ్లను అధికారులు ఆమనగల్ చెరువు వద్దకు తరలించి పూర్తిగా ధ్వంసం చేశారు. మొత్తం 34 కేసులకు సంబంధించిన ఈ క్రింది నిల్వలను అధికారులు మట్టుబెట్టారు:నాటుసారా: 88.7 లీటర్లునల్లబెల్లం: 3283 కేజీలుఅల్లం: 348.4 కేజీలుమద్యం: 4.1 లీటర్లుబీరు: 5.2 లీటర్లు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమనగల్ సీఐ, ఫ్యూచర్ సిటీ డీటీఎఫ్ ఎస్సై శ్రీనివాస్ గౌడ్, బైద్యనాథ్ చౌహాన్, ఎస్సైలు కృష్ణ ప్రసాద్, అరుణ్ కుమార్, స్వప్న మరియు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ప్రవర్తన ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు : బీజేపీ నాయకులు ఫైర్

**మిడ్జిల్, జూలై 24, నేటి శుభోదయ :**
బీజేపీ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ వైఖరిని నిరసిస్తూ ఆయన దిష్టి బొమ్మ దహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, యువ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు పల్లె తిరుపతి, మాట్లాడుతూ,,ప్రజాస్వామ్య దేవాలయంగా భావించే పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతున్న సమయంలో, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారిక నివాసం ఎదుట ధర్నా నిర్వహించడం అత్యంత బాధ్యతారాహిత్యమైన, చర్య అని నాయకులు తీవ్రంగా మండిపడ్డారు.శుక్రవారం మిడ్జిల్ మండల కేంద్రంలో రాహుల్ గాంధీ వైఖరిని నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. "నీట్ (NEET) పరీక్షల నిర్వహణకు సంబంధించిన సున్నితమైన అంశాలను కేవలం రాజకీయ లబ్ధి కోసం వినియోగిస్తూ ప్రజల అసలు సమస్యలను పక్కదారి పట్టించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోంది. దేశ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న వ్యక్తి ప్రజాస్వామ్య విలువలను, పార్లమెంటరీ వ్యవస్థను, రాజ్యాంగబద్ధమైన సంప్రదాయాలను గౌరవిస్తూ తన అభిప్రాయాలను పార్లమెంట్ వేదికగా వ్యక్తపరచాల్సిన బాధ్యత ఉంది. అలా కాకుండా ప్రధానమంత్రి నివాసాన్ని ముట్టడించే విధంగా నిరసనలు చేపట్టడం ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల రాహుల్ గాంధీకి ఉన్న నిర్లక్ష్యాన్ని



ప్రతిబింబిస్తోంది."అని నాయకులు అన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల సంరక్షణే ధ్యేయంగా నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు నరేందర్, ప్రధాన కార్యదర్శి వాసుదేవ్ శేఖర్, మండల ఉపాధ్యక్షులు ఎల్లయ్య, కిసాన్ మోర్చా మండలాధ్యక్షులు చిర్ర శేఖర్ రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు శేఖర్, మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు శాహజాది బేగం, పిఎసిఎస్ డైరెక్టర్ భీమయ్య, రామక్రిష్ణ, రామ్మోహన్ గౌడ్, ప్రేమ్ గౌడ్,విష్ణు,నరేష్ చారి, అంజి, అరుణ్,నవీన్,జంగయ్య, ఇదమయ్య, మల్లేష్ , శివ, లాలు, లింగం,మల్లేష్,రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు బాగా కురవాలని వరుణ యాగం

**ఇబ్రహీంపట్నం , జూలై 24, నేటి శుభోదయ :** మంచాల మండలం ఆరుట్ల గ్రామం శివాలయంలో వర్షాలు బాగా కురువాలి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ వరుణయాగం ఏర్పాటు చేశారు ముందుగా ఆరుట్ల గ్రా మ సర్పంచ్ మానిపాటి శోభాకుమార్ ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్ గ్రామపంచాయతీ పాలక మండలి సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామపెద్దలు కలిసి శివలింగానికి ప్రత్యేక అభి షేకం చేశారు అనంతరం దంపతులతో కలిసి వరుణయాగంలో కూర్చొని ప్రత్యేక పూజలు చేశా రు యాగం పూర్తి అయిన తర్వాత గ్రామంలోని మహిళలు బిందెలతో తెచ్చిన నీటితో పెద్ద ఎ త్తున శివలింగానికి జలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా గ్రామసర్పంచ్ మాని పాటి శోభాకుమార్ ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్ మాట్లాడుతూ సమయానికి వర్షాలు కురువక రైతులు నాన ఆందోళన చెందుతున్నారు వారసుడు కరుణించక వర్షాలు పడక పోతే వంటలు ఎలా కాపాడు కోవాలోఅని రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు అని అన్నారు అం దుకే శివాలయంలో వర్షం రావాలని ఆదేవుడు కటాక్షం కోసం వరణయాగం ఏర్పాటు చేశాం అ ని అన్నారు దేవుడు కరుణించి బాగావర్షాలు పడేలా దీవించాలని రైతులు వేసిన పంటలుబాగా పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని ఆదేవుడికి ప్రత్యేక పూజలుచేశాం అని అన్నారు ఈకార్యక్రమంలో పెద్దలు రాజరాజేశ్వరిదేవి ఆలయ నిర్మాణదాత వెదిరె పాండు రంగారెడ్డి వీఆర్ వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి గోగిరెడ్డి అంజిరెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి చిలుకల వెంకటేష్ ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరిఎల్లేష్ సొసైటీ డైరె క్టర్ కొంగర



జనార్దన్ రెడ్డి మాజీ ఎంపీటీసీలు చీరాల ర మేష్ కావలి శ్రీనివాస్ ముదిరాజ్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కొండిగారి శ్రావణ్ కుమార్ పంది శేఖర్ మంద మాధవి మోహన్ రె డ్డి అన్నంగళ్ళ జగన్నాథం పూన్నం రాము రావుల జంగయ్య మాదు గుల బాలమణి కృష్ణగౌడ్ మొర్రిపద్మ ఐలయ్య సాతిరి సత్యం ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కోరే బాబు పెద్దలు గుడ్డిమల్ల చంద్రయ్య ముదిరాజ్ వెదిరె వెంకటరమణరెడ్డి కురుమ సంఘం అధ్యక్షుడు రావుల భాష ము దిరాజ్ సంఘం అధ్యక్షుడు కావలి శ్రీనివాస్ ముదిరాజ్ ( హోటల్) చిందం రఘుపతి కొంగర వెం కట్ రెడ్డి దంటు మధుసూదన్ రెడ్డి మెండు వెంకట్ రెడ్డి వైయస్సార్ మాధగోని జంగయ్య గౌడ్ నుకం బాలరాజ్ ముదిరాజ్ ప్రజాగళం భూపాల్ ఆలయ కమిటీ సభ్యులు యువకులు తదిత రులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి : కుల్కచర్ల ఎంపీడీవో రామకృష్ణ నాయక్వికారాబాద్ జూలై 24 నేటి శుభోదయ

**వికారాబాద్ జిల్లా కుల్కచర్ల, జూలై 24, నేటి శుభోదయ :**
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులోగా ముగించాలని కుల్కచర్ల ఎంపీడీవో రామకృష్ణ నాయక్ బీఎల్ఓలకు ఆదేశించారు. మండల పరిధిలోని ముజాహిద్పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటరు నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా బీఎల్ఓలతో మాట్లాడుతూ, తమకు కేటాయించిన వార్డుల్లో సేకరించిన ఓటరు నమోదు దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముజాహిద్పూర్ సర్పంచ్ చంద్రభూపాల్ రావు, పంచాయతీ



కార్యదర్శి సంతోష్ కుమార్, సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హరిత గ్రామంగా తలకొండపల్లి ని తీర్చిదిద్దుతాం! సర్పంచ్ శేఖర్ యాదవ్

**తలకొండపల్లి , జూలై 24, నేటి శుభోదయ :**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో పచ్చదనం పెంపు లక్ష్యంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 'ఇంటింటికి చెట్టు' కార్యక్రమాన్ని సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్ద ఒక చెట్టును పెంచే బాధ్యత తీసుకోవాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు.వాతావరణ మార్పులు,పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని తలకొండపల్లి గ్రామాన్ని హరిత గ్రామంలో తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్ ముదిరాజ్,సెక్రటరీ సత్యం సార్,వార్డు సభ్యులు జ్యోతి,కిషోర్,వెంకటేష్ యాదవ్,తిరుమని రవి గౌడ్, ఎరుకలి దశరథ్,మల్లేష్,నర్సింహా,వాసు,శ్రీను చంద్రయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...



# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు త్వరగా అందించాలి

## : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

**రంగారెడ్డి, జూలై 24, నేటి శుభోదయ :**
ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,విద్య,గ్రామీణ అభివృద్ధి,వ్యవసాయ శాఖల అధికారులు,ఇతర సంబంధిత అధికారులతో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ,పంటల సాగు,సీజనల్ పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలో పనిచేస్తున్న పాఠశాలలు గురుకులాలలో 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్య అభ్యసించే విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు ఆగస్టు 25వ తేదీలోగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ క్రమంలో విద్యార్థుల కొలతలు,మాస్టర్ టైలర్లు,స్వయం సహాయక సంఘాల మహిళలకు దుస్తులు కుట్టేందుకు అవసరమైన ఏర్పాటు చేయాలని తెలిపారు.ఎల్ నినో వర్షబావ పరిస్థితుల దృష్ట్యా వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు వైపు అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహించాలని,కందులు,పెసర్లు,కూరగాయల పంటలు సాగును రైతులకు సూచించాలని తెలిపారు. సిజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించేందుకు అధికారుల సమన్వయంతో పని చేయాలని ప్రతి మండలంలో పాఠశాలల వారీగా యూనిఫాం తయారీ పనులకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు.రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని తప్పనిసరిగా సాధించాలని అన్నారు.రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని తప్పనిసరిగా సాధించాలని అన్నారు.యూనిఫాం తయారీలో నాణ్యతతో పాటు లక్ష్య సాధన కూడా సమానంగా ముఖ్యమని పేర్కొన్నారు.వస్త్రాల స్వీకరణ,బల్క్ కటింగ్,విద్యార్థుల కొలతల ప్రకారం వ్యక్తిగత కటింగ్,కుట్టింపు, పరిశీలన,పాఠశాలలకు అప్పగింత వరకు ప్రతి దశను పకడ్బందీగా నిర్వహించాలని






సూచించారు.మండల స్థాయిలో అధికారుల మధ్య సమన్వయం బలోపేతం చేసి,ఎంఈఓలు,ఏపీఎంలు,ప్రధానోపాధ్యాయులు,స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు (ఎస్ఎంసీలు) కలిసి పని చేయాలని ఆదేశించారు.ప్రతి దశలో బాధ్యతలు ఎవరు నిర్వర్తించాలనే విషయాన్ని ముందుగానే నిర్ణయించి,నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.పాఠశాలల వారీగా ప్రధానోపాధ్యాయులు,సంబంధిత సిబ్బందితో సమన్వయం కొనసాగిస్తూ పనుల పురోగతిని ప్రతిరోజూ సమీక్షించాలని సూచించారు.నిర్ణయించిన లక్ష్యాలను చేరుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కిరణ్మయి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కృష్ణారెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా వ్యవసాయ అధికారి సుజాత,పిడి మెప్మా వెంకట నారాయణ,ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రామేశ్వరి దేవి, సంబంధిత ఆర్.సి.ఓ.లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమం

**ఖమ్మం , జులై 24, నేటి శుభోదయ :** తెలంగాణ బిఆర్ఎస్ నాయకులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినోత్సవం సందర్భంగా రఘునాధపాలెం మండల మాజీ సర్పంచ్ చెరుకూరి ప్రదీప్ సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పండ్లు, దుస్తులు పంపిణీ చేసి తన అభిమానాన్ని, సేవా భావాన్ని చాటుకున్నారు. ప్రజల పట్ల ప్రేమ, ఆప్యాయతతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం.




# విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : డీటీడీఓ జనార్ధన్

**వికారాబాద్, జూలై 24, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల: గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి (డీటీడీఓ) జనార్దన్ తెలిపారు. జిల్లా డీటీడీఓగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలి అధికారిక పర్యటనలో భాగంగా కుల్కచర్ల గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలతో పాటు బండవెల్కిచర్ల ఆశ్రమ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలల్లో తరగతుల నిర్వహణ, బోధన విధానం, విద్యార్థుల హాజరు, మౌలిక వసతులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, బోధన నాణ్యతను మరింత మెరుగుపరచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేకంగా కృషి చేస్తోందని పేర్కొన్నారు.అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జనార్దన్ను ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుందర్ రాజ్తో పాటు ఉపాధ్యాయులు రాజేందర్ రాథోడ్, సతీష్, గోపాల్, రమేష్, రాముడు, నర్సింలు, వంశీకృష్ణ, శ్రీకాంత్, వెంకటయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# రోడ్డు ప్రమాదంలో భద్రాచలం టెంపుల్ ఇన్స్పెక్టర్ మృతి

**భద్రాద్రి కొత్తగూడెం, జులై 24, నేటి శుభోదయ :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో టెంపుల్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న రామిరెడ్డి శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.భద్రాచలం–కూనవరం ప్రధాన రహదారిపై ఆయన ద్విచక్ర వాహనంలో వెళుతుండగా సీఆర్పీఎఫ్ వాహనం ఢీకొట్టినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడిన రామిరెడ్డిని వెంటనే భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# పాఠశాల ఆవరణ లు హరితవనాలుగా మారాలి



**షాబాద్ , జులై 24, నేటి శుభోదయ :** విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన పెంపొందించడంతోపాటు పాఠశాల ఆవరణలను హరితవనాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకెళ్తుందని సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ప్రతినిధులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎంపిపిఎస్ నాగర గూడ, ఎంపీపీఎస్ షాబాద్, జడ్పీహెచ్ఎస్ హైతాబాద్ పాఠశాలలకు మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ తో కలిసి ఇన్స్పైర్ బ్రాండ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ నర్సరీ మొక్కలు మరియు వివిధ రకాల పండ్ల మొక్కలను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందించేందుకు సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ అందిస్తున్న సహకారం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు మొక్కలను నాటి వాటినీ సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. అలాగే సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ... విద్యతోపాటు పచ్చదనం, పోషక ఆహారం, ఆరోగ్యకరమైన జీవన విధానాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వసంత, కృష్ణయ్య, ప్రవీణ్, బాల్ రాజ్, సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ ప్రతినిధులు ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో విద్యార్థులు, యువత పై దాడిని ఖండిస్తూ ఖమ్మం జిల్లా విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ఖమ్మం, జులై 24, నేటి శుభోదయ :** దేఢిల్లీలో విద్యార్థులు, యువజనులపై జరిగిన పోలీసు దాడిని తీవ్రంగా ఖండిస్తూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోట్ల సాగర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువజనులపై బలప్రయోగం చేయడం, టియర్ గ్యాస్ ఉపయోగించటం, లాటీలకు శిలలు పెట్టి లాటించార్జ్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. విద్యార్థుల గొంతును అణచివేసే చర్యలను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్ష నిర్వహణలో చోటుచేసుకున్న పేపర్ లీకేజీ ఘటనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో బాధ్యత వహించాలని, నైతిక బాధ్యతగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని, విద్యార్థుల విశ్వాసాన్ని దెబ్బతీసే ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఇతర విద్యాసంస్థలు బంద్‌కు విశేష స్పందన తెలిపాయని, విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారని తెలిపారు. బంద్ విజయవంతానికి సహకరించిన విద్యార్థులు, అధ్యాపకులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల హక్కులను పరిరక్షించే వరకు యుఎస్ఎఫ్ఐ పోరాటం కొనసాగుతుందని, విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే విధానాలను, విద్యార్థులపై అణచివేత చర్యలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరంతరం ప్రతిఘటిస్తామని బొట్ల




సాగర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నికిల్, మధు, ఆన్సర్, సందీప్, అస్లాం, ఆఫ్రోజ్, సురేష్ బాబు, ప్రణయ్ లు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి : ఎంపీడీవో రామకృష్ణ నాయక్



**రాజేంద్రనగర్,జులై 24, నేటి శుభోదయ :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కుల్కచర్ల ఎంపీడీవో రామకృష్ణ నాయక్ బీఎల్ఓలకు సూచించారు. మండలంలోని ముజాహిద్‌పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ, బీఎల్ఓలు తమకు కేటాయించిన వార్డుల్లో సేకరించిన ఓటరు నమోదు దరఖాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రతి దరఖాస్తును నిబంధనల మేరకు పరిశీలించి నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ముజాహిద్‌పూర్ సర్పంచ్ చంద్రభూపాల్ రావు, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంతరిక్ష రంగంలో ఖమ్మం యువకుడి అరుదైన ప్రతిభ



**ఖమ్మం, జులై 24, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం, మాధాపురం గ్రామానికి చెందిన రైతు బిడ్డ నుంచి రాకెట్ శాస్త్రవేత్తగా ఎదిగి, భారత అంతరిక్ష రంగంలో 'విక్రమ్-1' (మిషన్ ఆగ్మన్) ప్రయోగ విజయానికి కీలక బృంద సభ్యుడిగా సేవలందించిన మోర్తాల నరేందర్ రెడ్డి ని శుక్రవారం తెల్దారుపల్లిలో ఎదులాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. తమ కష్టంతో, పట్టుదలతో రాకెట్ శాస్త్రవేత్తగా ఎదిగి మన జిల్లాకే కాకుండా మొత్తం దేశానికే గర్వకారణంగా నిలిచిన నరేందర్ రెడ్డి నేటి యువతకు నిజమైన స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని తెలిపారు.

# వృత్తిరిత్యా నైపుణ్యాలను పెంపొందించేందుకే జిల్లా పోలీసు సిబ్బందికి కంప్యూటర్ పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణ తరగతులు..

**సంగారెడ్డి ,జులై 24, నేటి శుభోదయ :**

* రెండవ బ్యాచ్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరైన జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి ఐపిఎస్.
* ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని వృత్తి రిత్య నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి.
* శిక్షణ పూర్తి చేసుకున్న సిబ్బందికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేసిన అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి ఐపిఎస్.

జిల్లా పోలీసు సిబ్బందిలో వృత్తిరిత్యా నైపుణ్యాలను పెంపొందించేందుకు వోక్సెన్ యూనివర్సి నిర్వహిస్తున్న రెండవ బ్యాచ్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి సంగారెడ్డి అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పూర్తిచేసుకున్న పోలీసు సిబ్బందికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, ప్రస్తుతం పోలీసు శాఖలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం విస్తృతమవుతున్న నేపథ్యంలో సిబ్బంది ఆధునిక సాఫ్ట్‌వేర్‌లపై పట్టు సాధించడం అత్యంత అవసరమని తెలిపారు. ఎంఎస్ ఆఫీస్, ముఖ్యంగా వర్డ్, ఎక్సెల్ వంటి సాఫ్ట్‌వేర్‌లలో ప్రావీణ్యం పెరగడం ద్వారా కార్యాలయ పనితీరులో వేగం, ఖచ్చితత్వం, సమర్థత మరింత మెరుగుపడుతుందని అదనపు ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, స్టేషన్ రైటర్లు, సైబర్ వారియర్స్, టెక్ టీమ్ సిబ్బందికి వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు మొత్తం 180 మంది సిబ్బందిని 3 బ్యాచ్‌లుగా విభజించి, ప్రతి బ్యాచ్‌కు 3 రోజుల చొప్పున శిక్షణను అందించడం జరుగుతుంది అన్నారు.శిక్షణలో నేర్చుకున్న



అంశాలను రోజువారీ విధుల్లో సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ప్రతి ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని తమ పనితీరును మెరుగుపరచుకునేందుకు ఒక సాధనంగా ఉపయోగించుకోవాలని సూచించారు. పోలీసు శాఖలో సేవల నాణ్యతను పెంచడంలో ఇటువంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా శిక్షణ విజయవంతంగా పూర్తిచేసుకున్న తొలి బ్యాచ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. వోక్సెన్ యూనివర్సిటీ యాజమాన్యం, ప్రొఫెసర్లకు పోలీసు శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వోక్సెన్ యూనివర్సిటీ డీన్ డా. దయాశంకర్, అసిస్టెంట్ డీన్స్, ప్రొఫెసర్స్, జిల్లా పోలీసు అధికారులు, శిక్షణ పొందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మ దినాన్ని పురస్కరించుకుని ముచింతల ప్రభుత్వ పాఠశాలలో మరుగు దొడ్ల నిర్మాణం : గిఫ్ట్ ఎ స్మైల్ సేవ సంస్థ

**రాజేంద్ర నగర్, జూలై 24, నేటి శుభోదయ :** ప్రతి సంవత్సరం రామ్ అన్న పుట్టినరోజు సందర్భంగా గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఒక సేవా కార్యక్రమాన్ని చేపట్టడం మా ఆనవాయితీ.గత సంవత్సరం షంషాబాద్ మండలం ముచ్చింతల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం కొత్త మరుగు దొడ్ల నిర్మాణాన్ని చేపడతామని మాట ఇచ్చాం.ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఆ పనిని విజయవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు అందించాం.జన్మదిన శుభాకాంక్షలు అన్నా!మీకు ఆరోగ్యం,ఆనందం,విజయాలతో నిండిన ఆయురారోగ్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.ఇప్పుడు మరో ఏడాది గిఫ్ట్ ఎ స్మైల్ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం.



# సదాశివపేట ఉత్సవ కమిటీ తరపున

**సంగారెడ్డి ప్రతినిధి , జూలై 24, నేటి శుభోదయ :** సదాశివపేటలో జరిగే బోనాలు, వినాయక చవితి మరియు వినాయక నిమర్జనం సంబంధించి పారిశుధ్యం మరియు ఏర్పాట్ల గురించి మున్సిపల్ చైర్మన్ , పాలకమండలి కి మరియు మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇచ్చి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్ గారు ఉత్సవ కమిటీ అధ్యక్షులు రవీంద్రనాథ్ గారు సభ్యులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగరాజు గౌడ్ దోనూర్ పాండురంగారెడ్డి, తాటికొండ నాగనాథ్ ,విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి



**మంథని,జులై 24, నేటి శుభోదయ :** రాష్ట్రవ్యాప్త బంద్‌లో భాగంగా శుక్రవారం మంథనిలో ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలను బంద్ నిర్వహించి ర్యాలీ, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ ఇన్‌చార్జి కెక్కర్ల సందీప్ మాట్లాడుతూ, నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఎన్‌టీఏను రద్దు చేసి రాష్ట్రాల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థి, యువజన నాయకులపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, కౌన్సిలర్ నూకల కమల్, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# మల్లాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు గ్యాస్ స్టవ్ సిలిండర్ అందజేసిన సర్పంచ్

**షాద్నగర్ ,జులై 24, నేటి శుభోదయ :**

* షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం వారికి సహకరించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని,చదువులలో చక్కగా రాణించి బావిభారత రథ సారతులుగా నిలవాలని అదేవిధంగా నేటి బాలలే రేపటి పౌరులు వారిని మనం తీర్చిదిద్దే విధానం దేశ భవిష్యత్తు నిర్ణయిస్తుంది పిల్లలకు సరైన విద్య ఆరోగ్యం మరియు నైతిక విలువలను అందించడం ద్వారా ఒక బలమైన సమర్థవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చు అని మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహ రెడ్డి కొనియాడారు ఆకాంక్షించారు.కొత్తూరు మండలంలోని మల్లాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం కొరకు నానా ఇబ్బందులు పడుతున విషయాన్ని గమనించి కట్టెల పొయ్యి మీద వంటలు చేయడం చూసిన సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి గ్యాస్ స్టవ్, గ్యాస్ సిలిండర్ విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి మాట్లాడుతూ..కట్టెల పొయ్యితో ఇబ్బందులను గమనించి తన వంతుగా సహాయం చేశానని ఆయన తెలిపారు.గ్యాస్ పొయ్యి విరాళం ఇవ్వడంతో



పాఠశాల ఉపాధ్యాయులు సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాలలో చదివే విద్యార్థులకు సహాయ, సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ విక్రం రెడ్డి,నాయకులు పాపిరెడ్డి, జయేందర్ రెడ్డి,దామోదర్ రెడ్డి, సుభాష్ రెడ్డి,కమల్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్ సునీత, వెంకటేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ నాయకత్వం రాష్ట్ర ప్రజలకు దిక్సూచి -మాజీ జెడ్పీటీసీ బానోతు కొండశాంతి

### నిలయంలో సేవా కార్యక్రమాలతో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**బోనకల్, నేటి శుభోదయ,జూలై 24 :** భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జన్మదిన వేడుకలను బోనకల్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం బోనకల్ మండలంలోని శాంతి నిలయంలో సేవా కార్యక్రమాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాంతి నిలయంలోని వృద్ధులకు, నిరాశ్రయులకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ బానోతు కొండ మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కేటీఆర్ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా కేటీఆర్ గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ప్రజల పట్ల అంకిత భావంతో పనిచేస్తున్న ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో ప్రజాసేవ అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బోనకల్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పారా ప్రసాద్, బంధం నాగేశ్వరరావు, ఇటుకల శ్రీను, గద్దల కనకయ్య, చిట్టిమోదు శ్రీనివాసరావు, చెల్లి ప్రసాద్, షేక్ నజీర్, ఆలమూరు ఉద్దండు, కాటేపల్లి శేఖర్, ముక్కపాటి అప్పారావు, తేలూరి రమేష్, కొనకంచి నాగరాజు, కంచర్ల బాబు, రాజారావు, శేషు, బాజీ, టైగర్, భూక్య శ్రీను, గంగుల పుల్లయ్యతో పాటు పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కళాశాలలలో సివిల్ పనులు పూర్తి చేయండి...

### -ప్రిన్సిపాల్ ల సమావేశంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్

**నిజామాబాద్, నేటి శుభోదయ, జూలై 24:** జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మంజూరైన నిధులతో త్వరగా సివిల్ పనులను,ఎలక్ట్రికల్ పనులను పూర్తి చేసి బిల్లులు సబ్మిట్ చేయాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవి కుమార్ ప్రిన్సిపాల్ లను ఆదేశించారు.శుక్రవారం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం ఇంటర్ విద్యా కార్యాలయంలో జరిగింది.జిల్లా ఇంటర్ విద్యా ఆధికారి మాట్లాడుతూ కళాశాలలో ఇతర మరమ్మతులు,ఎలక్ట్రికల్ మరమ్మతులు,అవసరమైన సామాగ్రి కొనుగోలు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు కూర్చునే ఫర్నిచర్ ను మరమ్మతులు చేయించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు.ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశం మేరకు ప్రిన్సిపాల్ లకు లెక్చరర్లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ శిక్షణ తరగతులకు అధ్యాపకులకు కేటాయించిన తేదీలలో హాజరయ్యే విధంగా ప్రిన్సిపల్ లు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి ఆదేశించారు.అలాగే ఈ విద్యా సంవత్సరంలో మరిన్ని అడ్మిషన్లను పెంచేందుకు గాను కళాశాల ప్రిన్సిపల్ లు,అధ్యాపకులు సమన్వయంతో ప్రతి గ్రామంలో ఇంకా 10వ తరగతి చదివి కళాశాలల లో చేరని విద్యార్థులను గుర్తించి వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాలని ఆదేశించారు.ఇదివరకే అడ్మిషన్లు ఆయిన విద్యార్థుల యుడైసు,ఆధార్ అప్డేట్లు వెంట వెంటనే చేయించాలని ప్రిన్సిపల్ లను జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు.ఈ విద్యా సంవత్సరానికిగాను విద్యార్థులకు ఇప్పటినుండి ప్రణాళిక బద్ధంగా విద్యాబోధన చేయడంతో పాటు విద్యార్థిని విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందించాలని,సామాజిక స్పృహను పెంపొందించాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి ప్రిన్సిపల్ లను ఆదేశించారు.అలాగే విద్యార్థిని విద్యార్థులకు స్లిప్ టెస్టులతో పాటు నెలవారి పరీక్షలను నిర్వహించి వారి మార్కులను నమోదు చేయాలని,ఫలితాలను విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలియజేయడంతో పాటు విద్యార్థులను గ్రేడుల వారిగా విభజించి ప్రత్యేక శిక్షణను ఇచ్చే విధంగా ఇప్పటి నుండి చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు.అధ్యాపకుల కొరత ఉన్న కళాశాలల్లో వెంటనే అతిథి అధ్యాపకులను నియమించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు.అలాగే బోధన బోధనేతర సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.



## జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గిలక రాజు ఎన్నిక

**రాజేంద్రనగర్, నేటి శుభోదయ, జూలై 24:** రాజేంద్రనగర్ దేవరాజ్ భవన్‌లో గురువారం నిర్వహించిన రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం నాలుగో మహాసభలో గిలక రాజును జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గిలక రాజు మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్న ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలుతో పాటు జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని,సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు.అలాగే పార్టీ, సంఘం పట్ల విధేయుడిగా ఉంటూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.మహాసభలో పాల్గొన్న నాయకులు గిలక రాజుకు శుభాకాంక్షలు తెలియజేసి,ఆయన సేవలు సంఘ అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు.



## ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

### -అదనపు కలెక్టర్ భుజంగరావు

**నిజామాబాద్, నేటి శుభోదయ, జూలై 24:** ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించేలా అవగాహన కల్పిస్తున్నామని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు అన్నారు.పంటల మార్పిడి విధానం ద్వారా సమకూరే ప్రయోజనాల గురించి వివరిస్తూ,రైతులు ముందుకు వచ్చేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,విద్య,గ్రామీణ అభివృద్ధి,వ్యవసాయ తదితర శాఖల అధికారులతో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ,పంటల సాగు,సీజనల్ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు.విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్య అభ్యసించే విద్యార్థులందరికీ 2 జతల ఏకరూప దుస్తులు ఆగస్టు 25వ తేదీలోగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎల్ నినో వర్షబావ పరిస్థితుల దృష్ట్యా వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు వైపు అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహించాలని,కందులు,పెసర్లు,కూరగాయల పంటల సాగు శ్రేయస్కరం అని రైతులకు సూచించాలని తెలిపారు.సిజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు.వీ.సీ అనంతరం అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులతో సమావేశమై సూచనలు చేశారు.ప్రతి రైతుకు అవగాహన కల్పించేలా వ్యవసాయ అధికారులు,శాస్త్రవేత్తలు,భూగర్భ జల శాఖ అధికారులు కృషి చేయాలని,ప్రజాప్రతినిధుల సమన్వయంతో క్షేత్ర స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక విధాలుగా తోడ్పాటును అందిస్తోందని,అర్హులైన ప్రతి రైతు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు నిర్ణీత గడువు లోపు అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అధికారుల పరస్పర సమన్వయంతో పని చేస్తూ సకాలంలో విద్యార్థులు అందరికీ ఏకరూప దుస్తులు అందేలా కృషి చేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయన్న,జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు,ముఖ్య ప్రణాళిక అధికారి కిషన్,జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.







## జర్నలిస్టులకు.. ఆగస్టు 3 వరకు బస్ పాస్ గడువు పొడిగింపు!

### -TUWJ IJU జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి

**సంగారెడ్డి, నేటి శుభోదయ,జూలై 24 :** సంగారెడ్డి, రాష్ట్ర , జిల్లా స్థాయిలలో పని చేస్తున్న జర్నలిస్టులకు 2026–2028 సంవత్సరాలకు సంబంధించిన అక్రిడిటేషన్ కార్డులు జారీ ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నదని TUWJ (IJU) సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. అర్హులైన వారికి కార్డుల జారీ ప్రక్రియ వివిధ దశలో ఉన్నదని అన్నారు.ఈ క్రమంలో కోర్టు ఉత్తర్వుల మేరకుఅక్రిడిటేషన్ కార్డులపై చెల్లుబాటు వ్యవధిని వచ్చే నెల అంటే ఆగస్టు మూడవ తేదీ వరకు పొడిగించారని చెప్పారు. దానికి అనుగుణంగా..పాత రాష్ట్ర , జిల్లా పాత్రికేయుల బస్ పాస్‌లన్నింటి చెల్లుబాటు వ్యవధిని 23.07.2026 నుండి 03.08.2026 వరకు (12) రోజులు పొడిగించారని పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారితో పాటు ఆర్టీసీ అధికారులకు ఉత్తర్వులు జారీ అయ్యాయని అన్నారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఉన్నతాధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారని బండారు యాదగిరి తెలిపారు.



## కూకట్పల్లి టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు గా ఎర్ర యాకన్న...




**కూకట్పల్లి, నేటి శుభోదయ,జూలై 24:** తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు తో పాటు హెల్త్ కార్డు ఇతర సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వంతో పోరాటం చేస్తామని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం భాగ్యనగర్ కాలనీ డివిజన్ పరిధిలోని ఏఎస్ రాజు నగర్ ప్రాంతంలో సంక్షేమ సంఘం భవనంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం అధ్యక్షతన ఏర్పాటుచేసిన (టి డబ్ల్యు జే ఎఫ్) కూకట్పల్లి నియోజకవర్గ మహాసభ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కేబుల్ టీవీ ఛానల్ రిపోర్టర్లకు, డిజిటల్ మీడియా రిపోర్టర్లకు ఇతర మాధ్యమాలకు చెందిన అర్హులైన జర్నలిస్టులకు అందరికీ అక్రిడేషన్ కార్డ్స్, హెల్త్ కార్డు, ఇతర సంక్షేమ పథకాలు వర్ధంప చేసే వరకు ప్రభుత్వంతో పోరాటం చేస్తామని అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ సమక్షంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎర్ర యాకన్న, ప్రధాన కార్యదర్శిగా నాగుల అంజిబాబు, కోశాధికారిగా షబ్బీర్, ఉపాధ్యక్షులుగా గోపి, కార్యవర్గ సభ్యులుగా నవీన్, సుజాత, నాగరాజుగౌడ్, లక్ష్మణ్ గౌడ్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు రవికుమార్, జగదీష్ గుప్తా, విద్యా వెంకట్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చైతన్య రెడ్డి, నాగరాజు గౌడ్, మహేందర్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది బాలరాజు, ఉపాధ్యక్షుడు కొండల్ రెడ్డి,తో పాటు పాల్గొన్నారు.

## జంతర్ మంతర్ లో జరిగిన లాఠీచార్జీ కి వ్యతిరేకంగా నిరసన ధర్నా చేసిన ఎస్ ఐ ఓ

**నిజామాబాద్, నేటి శుభోదయ, జూలై 24:** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గత కొద్ది రోజులుగా పలు డిమాండ్లతో ఆ ందోళ న చేస్తున్న విద్యార్థులకు సంఘీభావం ప్రకటిస్తూ,స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ – ఎస్ ఐ ఓ నిజామాబాద్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జుమా నమాజ్ అనంతరం నిజామాబాద్ నగరంలోని నెహ్రూ పార్క్‌లో శాంతియుత ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాలో ఎస్ఐఓ నాయకులు,కార్యకర్తలు,విద్యార్థులు,స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని,జంతర్ మంతర్ వద్ద పోరాడుతున్న తమ తోటి విద్యార్థులకు మద్దతుగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐఓ సిటీ ప్రెసిడెంట్ సయ్యద్ అన్సార్ అలీ మాట్లాడుతూ....విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా విద్యార్థులు లేవనెత్తుతున్న సమస్యలను ప్రభుత్వం తేలికగా తీసుకోవడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు.విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని,వారి ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిందని,దానిని అణచివేసే ప్రయత్నం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా,చర్చల ద్వారా సామరస్యపూర్వకంగా పరిష్కారం చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఇలాంటి అణచివేత ధోరణులు కొనసాగితే,దేశవ్యాప్తంగా ఎస్ఐఓ తరఫున మరిన్ని నిరసనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.



## బి ఆర్ ఎస్ పార్టీ లో చేరికలు .



**ఏన్కూర్, నేటి శుభోదయ,జూలై 24:**
ఆర్ఎంపీ వైద్య సంఘం అధ్యక్షులు పొట్లంపల్లి శ్రీనివాస్ ఏన్కూర్ మండల కేంద్రంలోని బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గులాబీ గూటికి చేరారు. వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మనీషా మదన్ లాల్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ..... పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, మనీషా మదన్ లాల్ ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాల లో పాలుపంచుకుంటానని, పార్టీ అభివృద్ధికి ప్రజాసేవకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. ముందుగా శ్రీనుకు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రైలు, చీటి కోటేశ్వరరావు, చీటి ముత్తయ్య, బుల్లయ్య, ఎస్కే నజీర్, తదితరులు పాల్గొన్నారు.

## నందిపేట్‌లో ఉచిత ఎన్ సి డి వైద్య శిబిరం.

**-ఉచితంగా 82 మందికి మందుల పంపిణీ.**



**నిజామాబాద్, నేటి శుభోదయ,జూలై 24 :**
మండల కేంద్రంలోని దుర్గాదేవి ఆలయం ప్రాంగణంలో ఉచిత ఎన్ సి డి వైద్య శిబిరం నిర్వహించారు.సర్పంచ్ ఎర్రం సిలిండర్ లింగం ప్రారంభించి,ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు.ప్రస్తుత జీవనశైలితో రక్తపోటు,మధుమేహం వంటి వ్యాధులు పెరుగుతున్నాయని,ముందస్తు పరీక్షలు అవసరమని పేర్కొన్నారు.రక్తపోటు,షుగర్,థైరాయిడ్,మలేరియా,డెంగ్యూ పరీక్షలు ఉచితంగా నిర్వహించి,82 మందికి ఒక నెలకు సరిపడా మందులను వైద్యులు పంపిణీ చేశారు.డాక్టర్ స్వాతి,వార్డు సభ్యులు కస్తూరి గంగాధర్,ఆశా కార్యకర్తలు,గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నందిపేట్ లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.



**నిజామాబాద్, నేటి శుభోదయ,జూలై 24 :**
నందిపేట్ మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.పలుగుట్ట కేదారేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా వెంటనే నీళ్లు ఇవ్వాలని,లేనిపక్షంలో కేటీఆర్ స్వయంగా వచ్చి పంపులు ఆన్ చేస్తారని నాయకులు హెచ్చరించారు.పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఆసుపత్రుల్లో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.నందిపేట్ మండల పార్టీ అధ్యక్షుడు మచ్చర్ల సాగర్,సీనియర్ నాయకులు వెల్మల్ రాజన్న,మాజీ సర్పంచులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం..

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని**
**ఎస్ఎఫ్ఐ డిమాండ్**

**వికారాబాద్, నేటి శుభోదయ,జూలై 24 :**
ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యలను ఖండిస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కార్యదర్శి అక్బర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, యువజనులు, ప్రజాసంఘాల ప్రతినిధులు బంద్‌లో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారని పేర్కొన్నారు.నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు, విద్యార్థుల భవిష్యత్తుతో జరిగిన నిర్లక్ష్యానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై పోలీసు బలప్రయోగానికి పాల్పడడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.దేశవ్యాప్తంగా విశ్వసనీయత కోల్పోయిన ఎన్‌టీఏను రద్దు చేసి, పారదర్శకంగా, విద్యార్థులకు న్యాయం చేసే విధంగా కొత్త ప్రవేశ పరీక్షల వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థుల ఆందోళనలను అణచివేయకుండా వారి డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తప్పించి విద్యా వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను పట్టించుకోకిపోతే దేశవ్యాప్తంగా మరింత ఉధృతమైన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ, జిల్లా కమిటీ సభ్యులు అనిల్, రాకేష్, దీపక్, ఆదిత్య, సిరియాస్, రెహాన్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సంస్థ చేయూత.



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ, జూలై 24 :**
పేద,మధ్య తరగతి విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలకు స్వచ్ఛంద సంస్థలు చేయూతనివ్వడం సంతోషకరమైన విషయమని రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపల్లి శ్రీనివాస రావు అన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల లకు స్ట్రీట్ కాజ్ అనే స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు రెం డు వాటర్ ప్యూరిఫైర్లను బహుకరించారు.విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపల్లి శ్రీనివాస రావు స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు.దూర ప్రాంతాల నుంచి వచ్చి హాస్టళ్లలో ఉంటు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు రక్షిత మంచినీరు అందించడానికి స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం సంతోషకరమైన విషయమన్నారు.భవిష్యత్తులో పాఠశాల విద్యార్థుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలను చేయాలని విజప్తి చేశారు.

## డొంకేశ్వర్‌లో ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాం 100% పూర్తి

**-బిఎల్ఓ లకు కాంగ్రెస్ పార్టీ నాయకుల సన్మానం**



**నిజామాబాద్, నేటి శుభోదయ, జూలై 24 :**
డొంకేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల బాబూరావు ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాం 100% పూర్తయినందుకు గాను బిఎల్ఓ లకు ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... ఎస్ఐఆర్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన బిఎల్ఓల కృషిని అభినందించారు.వారి సేవలను గుర్తు చేసుకుంటూ మొక్కలు,జ్ఞాపికలు అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిసీసి ఉపాధ్యక్షులు,ఆర్మూర్ నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇన్‌చార్జి ముసుకు వెంకట్రాంరెడ్డి,సర్ ప్రోగ్రాం సూపర్‌వైజర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు దశ గౌడ్,గంగాసారం సర్పంచ్ మహేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు ముఖేష్‌తో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంజపడుగులో డ్రై డే–ఫ్రైడే కార్యక్రమం



**మంథని, నేటి శుభోదయ, జూలై 24 :**
మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని భూలక్ష్మీ వాడ, 10వ వార్డు, 1వ వార్డులో శుక్రవారం డ్రై డే–ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, దోమల వ్యాప్తిని అరికట్టడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఎంపీవో షబ్బీర్ అలీకి సూచించారు. అలాగే నిల్వ ఉన్న డ్రైనేజీ నీటిలో దోమల నివారణ కోసం ఆయిల్ బాల్స్ వేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎల్క లక్ష్మి సదానందం, వార్డు సభ్యులు గొడ్డిపట్ల శంకర్, ఉదరి కవిత, ఏఎన్ఎం పద్మ, వీఓ రమాదేవి, ఆశా వర్కర్లు స్వప్న, సంధ్యతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డీడీఓపి రజనీ ని సన్మానించిన న్యాయవాదులు



**నిజామాబాద్, నేటి శుభోదయ, జూలై 24 :** ఇటీవల నిజామాబాద్ జిల్లా కోర్టు డిప్యూటీ డైరెక్టర్ ప్రాసిక్యూషన్ (డీడీఓపి)గా ఏం.రజనీ నియమితులై బాధ్యత చేపట్టిన సందర్భంగా న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు భవనంలో ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చన్నీ అందజేసి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ....న్యాయవాదుల పరస్పర సహకారంతో కేసులో సత్వర పరిష్కారం కోసం కృషి చేయాలని అందరి సమన్వయంతో న్యాయ వ్యవస్థ బలోపితం కోసం పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో న్యాయవాద పరిషత్ న్యాయవాదులు బిట్ల రవి,పడిగేల వెంకటేశ్వర్,ఆశ నారాయణ,మానిక్ రాజ్,పిల్లి శ్రీకాంత్,జయప్రకాశ్ లోహియా,చుక్క బోట్ల రాజు,రావణ్ రాథోడ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మద్దతుగా బిఆర్ఎస్వి ధర్నా

**రాజేంద్రనగర్, నేటి శుభోదయ,జూలై 24**
ఢిల్లీలో సిజేపి నిరసన కార్యక్రమంలో తీవ్రంగా గాయపడిన విద్యార్థులకు మద్దతుగా, దేశంలో విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు ఆదేశాల మేరకు ఈ ధర్నాను చేపట్టామని ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు, మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి , రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని మాట్లాడారు. ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ గారు మాట్లాడుతూ..."ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై దాడులు చేసి గాయపరచడం అత్యంత దారుణం అన్నారు. దేశంలో విద్యా రంగాన్ని తీవ్రంగా నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరి నశించాలి అని పేర్కొన్నారు. ఢిల్లీలో గాయపడిన విద్యార్థులకు పార్టీ సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థి విభాగం అధ్యక్షులు మధు చారి, రాముయాదవ్ , కొంపల్లి జగదీష్ , కార్మిక శాఖ విభాగం అధ్యక్షులు ఉప్పల్ శ్రీను , రాఘవేందర్ యాదవ్ , మైసీ రెడ్డి , భాస్కర్ , ప్రదీప్



చిన్న , వెంకటరమణ , అనిల్ రిషి నాని మరియు రాజేంద్రనగర్ నియోజకవరానికి చెందిన పార్టీ నాయకులు, ప్రతినిధులు, యూత్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## త్రాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట కార్యాచరణ - జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్




**ఖమ్మం, నేటి శుభోదయ, జూలై 24:** ఎల్నినో దృష్ట్యా జిల్లాలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పకడ్బందీ కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో త్రాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ పంటల అవగాహనపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామం వారీగా త్రాగునీటి సరఫరాపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. గ్రామాలు మిషన్ భగీరథ నీటిపై ఆధారపడేవి, స్థానిక వనరుల లభ్యతపై స్పష్టంగా స్టడీ చేయాలని, ఏ ఏ వనరులని వాడుకోవచ్చు, ఏ ఏ వనరులను రీ జనరేట్ చేసుకోవచ్చొ చూడాలన్నారు. గ్రామ గ్రామం క్షేత్ర స్థాయిలో సందర్శించి నీటి వనరుల గుర్తింపు చేయాలన్నారు.గ్రామ సర్పంచ్ లు, వార్డ్ సభ్యులు, ప్రజాప్రతినిధులతో అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి, ఎల్నినో పరిస్థితులు వివరించి, త్రాగునీటి, సాగునీటి, విద్యుత్ పొదుపుగా వాడడంపై చైతన్యం కల్పించాలన్నారు. వర్షాలు తక్కువగా ఉన్నందున నీటి పొదుపుపై అవగాహన కల్పించి, త్రాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. నీటి వనరులలో నీరు వృధా, మళ్లింపు జరగకుండా పటిష్ట నిఘా ఉంచాలన్నారు. త్రాగునీటిపై ప్రతిఒక్కరికి అవగాహన ఉండాలని, వచ్చే జూన్, జూలై వరకు దృష్టిలో పెట్టుకోవాలని తెలిపారు.గ్రామ పంచాయతీ, అంగన్వాడీ, వివో భవనాల నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఫామ్ పాండ్ ల గుర్తింపు చేయాలని, సూచించిన లక్ష్యం మేరకు ఫామ్ పాండ్ ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎస్ఈ ఇర్రిగేషన్ ఎం. వెంకటేశ్వర్లు, ఎస్ఈ మిషన్ భగీరథ శేఖర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడివో లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలే ప్రాణంగా..ప్రజాసేవే ధ్యేయంగా..

### -అనునిత్యం శ్రమించే నాయకుడు,యువతకు స్ఫూర్తి

**రాజేంద్రనగర్, నేటి శుభోదయ,జులై 24 :** ప్రజలే ప్రాణంగా..ప్రజాసేవే ధ్యేయంగా..అనునిత్యం శ్రమించే నాయకుడు,యువతకు స్ఫూర్తి.మా తారక రామన్న:పోరెడ్డి ధర్మారెడ్డి,ఎర్రోళ్ల యాదయ్య ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ బాటలో నడిచి కీలక పాత్ర పోషించి,నేడు రాష్ట్ర పునర్నిర్మాణంలో తన పాత్ర ముద్ర వేసుకున్నా మన తారక రాముడు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్న "ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం..అభాగ్యులకు కొండంత అండ" గా నిలిచిన కేటీఆర్ అన్న,ప్రజాసమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు.ఐటీ,పరిశ్రమలు,మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణను ప్రపంచ పటంలో అగ్ర పదంలో నిలిపిన కాటోర శ్రామికుడు మా అన్న రామన్న యువతకు స్ఫూర్తిగా,రైతు,విద్యార్థి,మహిళ అందరికీ అండగా నిలిచే నాయకుడుగా ఆయన చేస్తున్న సేవలు చిర స్మరణీయం.ఈశుభ సందర్భంగా బుద్వేల్ గవర్నమెంట్ హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హార్దిక 50 సంవత్సరాలు జన్మదిన శుభాకాంక్షలుతెలిపిన నాయకులు సరికొండ దుర్గేష్,వీర్లపల్లి నవీన్ కుమార్,బండ్ల నరేందర్,గిరిబాబు,ప్రవీణ్,నాగేష్,యాదగిరి,రాజు,వెంకటేష్ గౌడ్,నిష్కల్ రెడ్డి,విజయ్,హనుమాన్ జి,అకిరా నందన్,సునీల్ గౌడ్,ఎల్లయ్య,రాజిరెడ్డి,నీరజ్,సతీష్,అనుదీప్ రెడ్డి,నవదీప్,రవి కిరణ్,బాలు,ప్రదీప్,ప్రవీణ్ రాజ్,శివ తదితరులు పాల్గొన్నారు.అనంతరం భగవంతుడు తారక రామన్నకు సంపూర్ణ ఆయురారోగ్యాలు,సుదీర్ఘ ప్రజాసేవా అవకాశాన్ని ప్రసాదించాలని దేవుని మనసారా వేడుకుంటున్నామని రాజేంద్రనగర్ నియోజవర్గ నాయకులుపోరెడ్డి ధర్మారెడ్డి,ఎర్రోళ్ల యాదయ్య తెలిపారు.



## లక్షలాది మందిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపిన మహనీయులు చాగంటి

**నిజామాబాద్, నేటి శుభోదయ, జూలై 24 :** లక్షలాది మందిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపిన మహనీయులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు అని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ అన్నారు.ఇందూరు గోసేవ సమితి,సూరన్న అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నగర శివారులోని భూమారెడ్డి ఫంక్షన్ హాల్ లో "గోమాత వైభవం" పై ప్రవచనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్పాల్ చాగంటికి ఘనస్వాగతం పలికి సన్మానించి మాట్లాడారు.తన అద్భుతమైన ప్రవచనాలతో రామాయణం,భారతం,భాగవతం వంటి మహా గ్రంథాల్లోని విలువలను సామాన్యులకు సులభంగా అర్థమయ్యేలా వివరించడం జరుగుతుందన్నారు.మన సంస్కృతి సంప్రదాయాలను కుటుంబ విలువలు,ధర్మం యొక్క గొప్పతనాన్ని నేటి తరానికి చేరవేయడంలో ఆయన చేస్తున్న సేవ అమూల్యమైందన్నారు.సనాతన ధర్మ పరిరక్షణకు చాగంటి చేస్తున్న యజ్ఞం ఎంతో గొప్పద్దన్నారు.అలాగే ఇందూరులో గోమాత వైభవం పై ప్రవచనం చెప్పడానికి రావడం ఇక్కడి భక్తుల పూర్వ జన్మ సుకృతం అన్నారు.సనాతన ధర్మంలో గోవు కు ప్రత్యేక స్థానం ఉందని,ముక్కోటి దేవతలను గోవులో చూస్తామన్నారు.శుభాకార్యాల్లోనూ గోదానం చేయడం,గోవు పాలు,గోమూత్రంకు కూడా ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు.ప్రధానంగా గోమాత గురించి తెలియని విషయాలు ఎన్నో తెలియజేశారన్నారు.కార్యక్రమంలో ఇందూరు గోసేవ సమితి,సూరన్న అయ్యప్ప సేవా బృందం ప్రతినిధులు పాల్గొన్నారు.




## ఆగస్టు 30 నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాంలు అందించాలి

### -రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

**మంథని/పెద్దపల్లి, నేటి శుభోదయ,జూలై 24 :** ప్రభుత్వ, రెసిడెన్షియల్, కేజీబీవీ, మోడల్ పాఠశాలల విద్యార్థులందరికీ ఆగస్టు 30 నాటికి రెండు జతల నాణ్యమైన యూనిఫాంలు అందేలా పకడ్బందీ కార్యాచరణతో పనిచేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాఠశాల యూనిఫాంల కుట్టు పనుల పురోగతి, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహంపై సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంజయ్ జాజు మాట్లాడుతూ రాష్ట్రంలో నీటి లభ్యత తగ్గిన నేపథ్యంలో పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జూలై 27 నుంచి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో నిర్వహించే ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళాలను విజయవంతం చేయాలని, కంది, పెసర, మినుములు, అలసందలు, పొద్దుతిరుగుడు, చిరుధాన్యాలు, కూరగాయలు వంటి పంటలను రైతులు సాగు చేసేలా విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో బోరు నీటిపై ఆధారపడిన వరి సాగును నిరుత్సాహపరచాలని సూచించారు.పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్ మాట్లాడుతూ ఆగస్టు 15 నాటికి ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా చర్యలు తీసుకోవాలని, యూనిఫాంల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదన్నారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ సూపర్ ఎల్‌నినో ప్రభావంతో నీటి నిల్వలు తగ్గినందున ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాల టైలర్ల ద్వారా కుట్టు పనులను వేగవంతం చేసి ఆగస్టు 30 నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాంలు అందించాలని తెలిపారు. యూనిఫాంల తయారీ, సరఫరా, నాణ్యతపై జిల్లా, మండల స్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా విద్యాశాఖ అధికారి శారదతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.






## అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి శ్రమదానం



**నిజామాబాద్, నేటి శుభోదయ ,జులై 24:** అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవం సందర్భంగా ప్రజల భద్రతే నిజమైన స్వీయ సంరక్షణ అనే సందేశంతో కాంగ్రెస్ నాయకులు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నాగపూర్–ఇత్వార్పేట్–జలాల్పూర్ గ్రామాలకు వెళ్లే రహదారిపై శ్రమదానం నిర్వహించారు.రోడ్డు ఇరువైపులా పెరిగిన బొబ్బిలి చెట్లు,పొదల కారణంగా వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కలిసి స్వచ్ఛందంగా శ్రమదానం చేసి రహదారిని ఆక్రమించిన చెట్లు,పొదలను తొలగించే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇటీవల ఇదే రహదారిపై జరిగిన ప్రమాదంలో జలాల్పూర్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొంటూ,ప్రజల ప్రాణాల రక్షణే తమ ప్రధాన బాధ్యత అనే ఉద్దేశంతో ఈ శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టామని మానాల మోహన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు మోహన్ రెడ్డి,సంతోష్,వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి,బాల్కొండ మండల ప్రెసిడెంట్ ప్రవీణ్,మాజీ మండల ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్,ముప్కాల్ మాజీ ప్రెసిడెంట్ ముత్యం రెడ్డి,వేంపల్లి సర్పంచ్ మహేష్,కుకునూర్ సర్పంచ్ భూమా రెడ్డి,కాంగ్రెస్ నాయకులు రవి,అరవింద్,ప్రవీణ్ గౌడ్,శ్రీనివాస్,గంగాధర్,కపిల్,నాగేష్,కృష్ణ,కిషన్ గౌడ్,నర్సారెడ్డి,సంజీవ్,యూనిస్,జావేద్,ఇమ్రాన్,రియాజ్,హనుమంతు,మహేష్,భూమేష్,శివ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రమదానాన్ని విజయవంతం చేశారు.

## జిల్లాస్థాయి యోగ పోటీలు



**ఖమ్మం, నేటి శుభోదయ, జూలై 24 :** ఖమ్మం జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆగస్ట్ 16వ తేదీన జిల్లాస్థాయి యోగ పోటీలు జరుపుటకు ఈరోజు అనుముల రామి రెడ్డి ఏసీ గార్డెన్స్ లో యోగాసన భారత్ నేషనల్ జాయింట్ సెక్రెటరీ అండ్ తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి అయిన నందనం కృపాకర్ ఆధ్వర్యంలో ఖమ్మం సభ్యులతో సమావేశం జరిగింది.ఇందులో భాగంగానే కార్యవర్గం ఏర్పాటు అలానే యోగ డే సెలబ్రేషన్స్ సర్టిఫికెట్స్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ కన్వీనర్ కమర్తపు గోపాల్ రావు జిల్లాస్థాయి యోగా పోటీల బ్రోచర్ ని విడుదల చేశారు.కో–కన్వీనర్ ఈడుపుగంటి కిషోర్ మాట్లాడుతూ ఈ పోటీల్లో 10 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల వయసు మధ్యలో ఉన్నవాళ్లు పాల్గొనవచ్చని,సిలబస్ మరియు వివరాలకు 9059509969 నెంబర్ కు సంప్రదించాలని తెలియజేశారు. అలానే యోగ మాస్టర్ యందవ రమేష్ మాట్లాడుతూ ఈ పోటీల్లో ట్రెడిషనల్,ఆర్టిస్టిక్ సోలో,ఆర్టిస్టిక్ పెయిర్,రిథమిక్ పెయిర్ ఈవెంట్లలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

## షాద్ నగర్ లో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశంలో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి.



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ, జులై 24 :** షాద్ నగర్ లో బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగిందని తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడి తెలిపారు.శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర బీజెపి కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ...ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు.బహదూర్ గుడా ప్రాంతంలో సుమారు 650 ఎకరాల భూసేకరణతో రైతులకు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు.350 ఎకరాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూములు లాక్కోవాలని చూస్తుందని విమర్శించారు.రైతులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పాలనలో అమలవుతున్న ప్రజా సంక్షేమం,మౌలిక సదుపాయాలు,డిజిటల్ సేవలు, విదేశాంగ వ్యవహారాలు,జాతీయ భద్రత తదితర రంగాలలో దేశం విశేష పురోగతి సాధించిందని చెప్పుకొచ్చారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామగిరిలో ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు

### -రోగులకు పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు



**మంథని/రామగిరి, నేటి శుభోదయ, జూలై 24 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలను శుక్రవారం రామగిరి మండల బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నాగేపల్లి చౌరస్తాలో కేక్ కట్ చేసిన అనంతరం బేగంపేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల కోసం నిరంతరం కృషి చేసే నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. ఢిల్లీలో ఉద్యమం చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా తన జన్మదిన వేడుకలను రద్దు చేసుకుని హైదరాబాద్‌లో నిరసన కార్యక్రమంలో పాల్గొనడం ఆయన ప్రజా నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. మాజీ రైతుబంధు అధ్యక్షుడు మేధరవేన కుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఐటీ మంత్రిగా కేటీఆర్ రాష్ట్రానికి అనేక ఐటీ పరిశ్రమలను తీసుకువచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సంస్థ చేయూత



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ, జూలై 24:**
పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలకు స్వచ్ఛంద సంస్థలు చేయూతనివ్వడం సంతోషకరమైన విషయమని రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపల్లి శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లకు స్ట్రీట్ కాజ్ అనే స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు రెం డు వాటర్ ప్యూరిఫైర్లను బహుకరించారు. విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపల్లి శ్రీనివాస రావు స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చి హాస్టళ్లలలో ఉంటు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు రక్షిత మంచినీరు అందించడానికి స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం సంతోషకరమైన విషయమన్నారు. భవిష్యత్తులో పాఠశాల విద్యార్థుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలను చేయాలని విజప్తి చేశారు.

## నిమ్మల రామకృష్ణ గౌడ్ అద్వర్యంలో కేటీఆర్ జన్మదిన సందర్భంగా ఫ్రీ మెడికల్ క్యాంపు



**శేరిలింగంపల్లి, నేటి శుభోదయ, జూలై 24:**
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు 51వ జన్మదినం పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవరం హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని యూత్ కాలనీలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో షేక్ సాబేర్ పర్యవేక్షణలో ఫ్రీ మెడికల్ హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది...అనంతరం నాయకులు కార్యకర్తలు కలసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాలా హరీష్ రావు తిరుపతిరెడ్డి, శేఖర్ గౌడ్ , వేణుగోపాల రావు, మల్లారెడ్డి, సంగారెడ్డి, జనార్దన్ గౌడ్, మల్లేష్, రాజు సంతోష్, జాన్సన్, సీతారాం, మహారాజ్, శ్రీనివాస్, రాజు, మసూద్, ఆకాష్ ,రమేష్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

### - ఎమ్మెల్యే బాలు నాయక్

**డిండి (గుండ్లపల్లి), నేటి శుభోదయ, జూలై 24 :** అర్హులైన ప్రతి ఒక్కరూ పేరును ఓటరు జాబితాలో చేర్చాలని ఎమ్మెల్యే బాలు నాయక్ డిసిసి అధ్యక్షులు కైలాష్ నేత బిఎల్ఓలకు సూచించారు. డిండి తో పాటు చెరుకుపల్లి గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. ఓటు రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన హక్కు అని ఈ సందర్భంగా పేర్కొన్నారు కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు అధికారులు, ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఖమ్మం జిల్లా తాగునీటి అవసరాలకు గోదావరి జలాలు.



**ఏన్కూరు, నేటి శుభోదయ, జూలై 24:** రాష్ట్రంలో నెలకొన్న 'ఎల్ నినో' తీవ్ర వాతావరణ పరిస్థితుల వల్ల ఖమ్మం జిల్లా ప్రజలు తాగునీటి ఎద్దడి ఎదుర్కొకుండా ప్రజా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. భద్రాచలం వద్ద సీతారామ ప్రాజెక్టు నుంచి గోదావరి జలాలను తాగునీటి అవసరాల కోసం ఖమ్మం జిల్లాకు అందిస్తోందని ఆయన అన్నారు. రెండు రోజులుగా నీటిని తరలిస్తున్న గోదావరి జలాలను డిప్యూటీ సీఎం భట్టి శుక్రవారం సాయంత్రం ఏన్కూర్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఎల్ నినో ప్రభావం ఎంత ఉన్నప్పటికీ, జిల్లాలో ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు.ఏన్కూర్ రెగ్యులేటర్ వద్ద నాగార్జునసాగర్ కాలువలోకి సీతారామ ఎత్తిపోతల పథకం నీటి పంపిణీ ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. సీతారామ ప్రాజెక్టు నుంచి సుమారు 1,500 క్యూసెక్కుల గోదావరి నీటిని ఏన్కూర్ రెగ్యులేటర్ వద్దకు తీసుకువచ్చి, అక్కడి నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా పలు చెరువులకు, ప్రాజెక్టులకు నీటిని తరలింపు జరుగుతోంది.ఏన్కూర్ రెగ్యులేటర్ నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా దిగువ వైపునకు 1,000 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. ఈ నీరు సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న లంకా సాగర్ ప్రాజెక్టు వరకు వెళుతుంది. రెగ్యులేటర్ నుంచి ఎన్ఎస్పీ కాలువ ద్వారా పైభాగంలో ఉన్న ప్రాంతాలకు 500 క్యూసెక్కుల నీటిని మళ్లిస్తున్నారు. ఇందులో 250 క్యూసెక్కుల నీటిని వైరా రిజర్వాయర్‌కు మళ్లించడం జరుగుతోంది. మిగిలిన 250 క్యూసెక్కుల నీటిని పరిధిలోని చెరువులకు విడుదల చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, ఇరిగేషన్ అధికారులు, ఆర్ ఐ శ్రీనివాసరావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, జూలూరుపాడు మండల అధ్యక్షుడు మంగీలాల్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ లు కొప్పుల ప్రభావతి రెడ్డి, సామెల్, ఓబీసీ మొగిలి నాగరాజు, మేడ ధర్మారావు, మొగిలి శ్రీనివాసరెడ్డి, సీతారాములు, సాయి రోహిత్, పంతగాని నరేష్, శేఖర్కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకోవడానికి శని, ఆది వారాలలో ప్రత్యేక శిభిరాలు

### - రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, నేటి శుభోదయ, జూలై 24 :**
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో శని ఆది వారాలలో ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకోవడానికి, పూర్తి చేసి తిరిగి ఇవ్వడానికి శని, ఆదివారాలలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు నియోజకవర్గ ఎలక్ట్రోల్ ఆఫీసర్, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గం పరిధిలో 6,35,283 మంది ఓటర్లుండగా ఇప్పటి వరకు 3,26,785 మంది ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకుని (డిజిటలైజెడ్) ఆన్ లైన్ చేయడం జరిగిందన్నారు. అంటే నియోజకవర్గం లో 51.44 శాతం పూర్తయిందన్నారు. ఇంకా 2,78,670 మంది ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాలు రావాల్సి ఉన్నాయన్నారు. 29, 828 మంది ఓటర్ల అడ్రస్ లు తెలియడం లేదన్నారు.

**ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోండి**

శని, ఆదివారాలలో అన్ని బస్తీలలో ఉన్న పోలింగ్ బూత్ ల వద్ద, బస్తీ ప్రధాన కూడళ్ల వద్ద, కాలనీలలో, కమ్యూనిటీ హాల్ లలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరాలలో బీ ఎల్ ఓ లు, వివిధ విభాగాల సిబ్బంది అందుబాటులో ఉండి ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకుంటారన్నారు. ఈ రెండు రోజులలో ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి ఇవ్వాలన్నారు. ఆలస్యం చేస్తే ఓటు పోయే ప్రమాదం ఉందన్నారు.

**ఆగస్టు 3 తర్వాత ఓటరుగా నమోదు కావాలంటే అడ్రస్ ప్రూఫ్ లాంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది :**

ఆగస్టు 3 లోగా ఎన్యూమరేషన్ ఫారాలను ఇచ్చినట్లయితే సులభంగా ఓటరు జాబితాలో పేరు నమోదు అవుతుందని నియోజకవర్గం ఎలక్ట్రోల్ ఆఫీసర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆ తర్వాత పేరు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలంటే అడ్రస్ ప్రూఫ్, వయస్సు ధృవీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. అందుకే సులభంగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడానికి త్వరగా తమ ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకుని పూర్తి చేసి ఇవ్వాలని సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కోరారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని 420 హామీలే



**సంగారెడ్డి ప్రతినిధి , జూలై 24, నేటి శుభోదయ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడిచిన ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని బీఆర్ఎస్ నేత, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి విమర్శించారు. శుక్రవారం సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కేటీఆర్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధిలో కేసీఆర్ నాయకత్వం, కేటీఆర్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇప్పటికీ కేసీఆర్ నాయకత్వం అవసరమని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. ప్రజలు హామీల అమలు కోరితే అసత్య ఆరోపణలు చేస్తూ దృష్టి మళ్లించే రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు.స్థానిక సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ రాజకీయాలు మాట్లాడటం విడ్డూరమని అన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో బైపాస్ రోడ్డు నిర్మాణం అస్తవ్యస్తంగా సాగుతోందని, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డికి నిజంగా సోయి ఉంటే బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని సక్రమంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఉపయోగం లేని పనులకే ప్రాధాన్యం ఇస్తున్నారని, కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును నమ్మడం లేదని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ది చెబుతారని అన్నారు.నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారంపై ఇందిరాపార్క్ వద్ద బీఆర్ఎస్ నిర్వహించనున్న మహాధర్నాకు పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని, యువత పెద్దఎత్తున పాల్గొంటారని తెలిపారు.కేటీఆర్, హరీశ్‌రావు రాష్ట్ర ప్రజల సమస్యలపై నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజా గొంతుకగా నిలుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజా సమస్యలను పక్కనబెట్టి హైడ్రామాలు చేస్తున్నారని, సంగారెడ్డి బైపాస్ రోడ్డు వంటి కీలక సమస్యలను పరిష్కరించడంలో జగ్గారెడ్డి విఫలమయ్యారని విమర్శించారు.ఈ సందర్భంగా చింత సాయినాథ్ మాట్లాడుతూ, కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ పట్టణాల అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ అభివృద్ధి, పరిపాలనలో తనదైన ముద్ర వేసిన నాయకుడని పేర్కొన్నారు.అనంతరం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ విజేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి, చింత గోపాల్, కొండల్ రెడ్డి, నాగరాజు గౌడ్, రామప్ప, మల్ల గౌడ్, చక్రపాణి, మధుసూదన్ రెడ్డి, విఠల్, పెద్దగొల్ల ఆంజనేయులు, వేణుగోపాల స్వామి, కౌన్సిలర్లు లాడె మల్లేశం, పొన్న రాజేందర్ రెడ్డి, నవీన్, దశరథ్ రెడ్డి, జాఫర్, సురేష్, శ్రీధర్ రెడ్డి, లాడే బాలు, విష్ణువర్ధన్, వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్వీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగండ్ల లో ఘనంగా హరి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో కెటిఆర్ జన్మ దిన వేడుకలు



**శేరిలింగంపల్లి, నేటి శుభోదయ,జూలై 24 :** నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డిలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజా సేవలో నిరంతరం శ్రమిస్తున్న మున్సిపల్ కార్మికులకు దుస్తులను పంపిణీ చేసి వారిని ఘనంగా సత్కరించారు. అలాగే కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ శ్రేణులతో కలిసి నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోవింద్, గద్దర్ రాజ్, రాజు ముదిరాజ్, వెంకట్ రెడ్డి, భీమ్ రాజ్, రాణి, పరమేష్, బాలరాజ్, రవికుమార్, నవాజ్, శ్రీకాంత్, సురేష్, నర్సింహ, ఎం.తిరుపతి, చందన్, సాంబ, అరుణ్, శ్రీను, రాము, నర్సిత, రమేష్, తరుణ్, గోవర్ధన్, మోహన్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620